# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి :14 | సంచిక : 287 | సోమవారం 13-10-2025 | పేజీలు : 12 | వెల-3




## ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం!



2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖను అభివృద్ధి చేస్తాం
ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం
హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు పడితే విశాఖకు పదేళ్ల సమయం చాలు
భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి!
డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ప్రారంభ%శీ% అనంతర కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్



# ఎస్సారెస్పీ ఫేజ్ 2కు దామోదర్‌రెడ్డి పేరు

24 గంటల్లో జీవో విడుదల చేస్తాం
ఆర్డీఆర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి ఇది
దామన్న వల్లే నల్లగొండకు గోదావరి జలాలు
ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
దామోదర్‌రెడ్డి సంతాప సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## యువత.. పాతికేళ్ల భవిత కోరుతున్నారు

ఉచితాలు, పథకాలు కాదు!
పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్



## డిజిటల్ ప్లంబింగ్‌తో విస్తృత పెట్టుబడులు

## వివేక్ వర్సస్ అడ్లూరి






ముగిసిన వివాదం మళ్లీ తెరపైకి!
నాపై కావాలనే మంత్రి అడ్లూరి విమర్శలు ఆయన్ను రాజకీయాల్లో ప్రోత్సహించింది కాకానే అడ్లూరితో నాకు విభేదాల్లేవు: మంత్రి వివేక్ వివేక్ పార్టీ నేతల సమక్షంలో మాట్లాడాల్సింది ఆయన కుమారుడిని గెలిపించింది మేం కాదా? ఇక అధిష్ఠానమే చూసుకుంటుంది: అడ్లూరి

మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామి మధ్య సమసిపోయిందనుకున్న వివాదం మళ్లీ రాజుకుంది. జూబ్లీహిల్స్‌లో ప్రెస్‌మీట్ సందర్భంగా చోటుచేసుకున్న ఘటనపై అడ్లూరి చేసిన వ్యాఖ్యలను వివేక్ తాజాగా



## రిజర్వేషన్ల సాధనకు బీసీ జేఏసీ

రాష్ట్రంలో ఏకమైన బీసీ సంఘాలు జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య
వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్



# గూగుల్-రైడెన్‌తో రేపు ఒప్పందం

2029 నాటికి విశాఖలో డేటా సెంటర్ పూర్తి
దేశంలోనే అతిపెద్ద డేటా హబ్‌గా విశాఖ
విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం
ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నాం
గత తప్పిదాలు పునరావృతం కానివ్వను



త్వరలోనే కుట్ర బయటపడుతుంది: సీఎం
ఇది సాధారణంగా జరిగిన నేరం కాదు
నకిలీ గుట్టు తేల్చేలా ఎక్సైజ్ సురక్ష యాప్
ఈనెల 16 నుంచి అందుబాటులోకి
ప్రజారోగ్యమే నాకు ముఖ్యం
యాచకుల మరణాలనూ 'నకిలీ' ఖాతాలో వేస్తున్నారు
తప్పుడు ప్రచారం సహించం
సీఎం చంద్రబాబు హెచ్చరిక
'సిట్'లో ఏలూరు ఐజీ అశోక్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్

2లో

# నకిలీ మద్యంపై సిట్

నకిలీ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇది సాధారణంగా జరిగిన నేరం కాదని... భారీ కుట్ర ఉందని తెలిపారు. కుట్రదారులెవరో త్వరలోనే బయటపడుతుందని అన్నారు. ఇందులో దిగ్భ్రాంతికరమైన అంశాలు వెలుగు చూసే అవకాశముందని తెలిపారు.

ఆదివారం సాయంత్రం ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు 'ఎక్సైజ్ సురక్ష' పేరుతో కొత్త యాప్‌ను ఆవిష్కరించారు. మద్యం సీసాపై ఉన్న బార్ కోడ్‌ను యాప్ ద్వారా స్కాన్ చేస్తే ఆ సీసా ఉత్పత్తి నుంచి అమ్మకం వరకు అన్ని వివరాలు తెలుస్తాయని... కోడ్ స్కాన్ కాకపోతే అది నకిలీగా నిర్ధారణ అవుతుందని వివరించారు. ఈ యాప్ పనిచేసే తీరుపై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. మరిన్ని వివరాలు చంద్రబాబు మాటల్లోనే...

**గత ప్రభుత్వ పాపం...**

నకిలీ మద్యం అనేది కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్య.

# గూగుల్-రైడెన్‌తో రేపు ఒప్పందం

గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో మంగళవారం ఒప్పందం చేసుకునేందుకు ఢిల్లీ వెళుతున్నానని, ఇది తన రాజకీయ జీవితంలో అపూర్వ ఘట్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 2029 నాటికి విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేస్తారని చెప్పారు. ఆదివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెడుతున్నామని, ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా గూగుల్ వంటి సంస్థలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో విశాఖపట్నం దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ హబ్‌గా మారబోతోందని అన్నారు. ఓ వైపు డేటా సెంటర్ మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో విశాఖపట్నం రూపురేఖలు మారబోతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తుంటే వాటిని అడ్డుకునేందుకు కొందరు బెదిరింపులకు దిగడం ఫ్యాషన్‌గా మారిపోయిందన్నారు. నవంబరులో జరిగే పెట్టుబడుల సదస్సుకు ప్రధాని మోదీని ఆహ్వానించనున్నట్లు తెలిపారు.

**పార్టీలో సీనియర్లకు తగిన గౌరవం** పార్టీలో సీనియర్లకు తగిన గౌరవం కల్పిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో కొత్త తరాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని,

యువతరానికి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించేందుకు పార్టీ కార్యాలయంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. 15 ఏళ్లు సీఎంగా ఉండటం గొప్ప విశేషమని ప్రధాని తనకు ఫోన్ చేసి చెప్పినప్పుడు, మీరు 25 ఏళ్లు ప్రభుత్వాధినేతగా (ముఖ్యమంత్రి-ప్రధాని) ఉండటం ఇంకా గొప్ప విశేషమని మోదీకి చెప్పానని అన్నారు.

రాష్ట్రంలో వైకుంఠపాళి విధానం వల్ల కొన్నిసార్లు అధికారానికి దూరమయ్యానని చెప్పారు. తాను అధికారానికి దూరంగా ఉండటంలో ప్రజల తప్పు లేదని, తానే కొన్ని జాగ్రత్తలు తీసుకుని ఉంటే బాగుండేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రం బాగుండాలనే ఉద్దేశంతో పరిపాలన చేశానే తప్ప మరేదీ ఆలోచించలేదని, ఇప్పుడు పరిపాలనతో పాటు రాజకీయం కూడా చేస్తున్నానని అన్నారు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నానని తెలిపారు.

# నకిలీ మద్యంపై సిట్

2019-24 మధ్య నకిలీ మద్యంప్రారంభమైంది. దాంతోపాటు గంజాయి, డ్రగ్స్ కూడా విచ్చలవిడిగా విస్తరించాయి. వాటిపై ఈ ప్రభుత్వం ప్రక్షాళన ప్రారంభించింది. 'ఈగల్' ద్వారా గంజాయిని నియంత్రించాం. వైసీపీ ప్రభుత్వంలో డిస్టిలరీలను బలవంతంగా లాక్కున్నారు. నచ్చిన బ్రాండ్లు అమ్ముకున్నారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు లేకుండా చేశారు. వాటన్నిటిపై మేం వచ్చాక విచారణ ప్రారంభించాం. అయినప్పటికీ భయం లేకుండా నకిలీ మద్యమంటూ బరితెగించారంటే దీని వెనుక కుట్ర ఉందని అర్థమవుతోంది. నేరస్థులు ఎవరైనా సరే, ఎలాంటి ముసుగు కప్పుకొన్నా, ముసుగు తొలగించి కొరడా ఝులిపిస్తాం!

**ఈ పరిస్థితి ఇదే తొలిసారి...** నేను సీఎంగా 15ఏళ్లు పూర్తిచేసుకున్నా. 15ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. మొత్తం టీడీపీ ప్రభుత్వం 22ఏళ్లు అధికారంలో ఉంది. కానీ, ఎప్పుడూ చూడని వింత ధోరణి ఇప్పుడు కనిపిస్తోంది. 1995 నుంచి ఇప్పటిదాకా నేను సీఎంగా ఉన్నప్పుడు ఎన్నడూ నకిలీ మద్యం చూడలేదు. దాని గురించి మాట్లాడాల్సిన అవసరం రాలేదు. ఇప్పుడు వైసీపీ వల్లే ఆ పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వంలో నాణ్యత లేకపోవడం, ధరలు పెంచడం వల్ల పక్క రాష్ట్రాల మద్యం రాష్ట్రంలోకి వచ్చింది. మేం ఇవన్నీ నియంత్రించాం. ములకలచెరువు ఘటనలో 16 మందిని, ఇబ్రహీంపట్నం ఘటనలో ఏడుగురిని అరెస్టు చేశాం. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు మా పార్టీకి చెందినా చర్యలు తీసుకున్నాం. ములకలచెరువు నకిలీ మద్యం బయటపెట్టిందే మా ప్రభుత్వం. దాని లోతుల్లోకి వెళ్లేకొద్దీ షాకింగ్ విషయాలు తెలుస్తున్నాయి. త్వరలో అవి బయటపెడతాం.

**వీరితోనే సిట్...** నకిలీ మద్యంపై విచారణకు సిట్‌ను నియమిస్తున్నాం. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తి, టెక్నికల్ ఎస్పీ మల్లికా గార్గ్, ఎక్సైజ్‌లో ఒక అధికారితో సిట్ ఏర్పాటుచేస్తున్నాం. ఆఫ్రికాలో నకిలీ మద్యం తయారీ నేర్చుకుని, దానిని ఏపీలో అమలుచేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇకపై ప్రతి మద్యం షాపులో ప్రతి సీసాను స్కాన్ చేసిన తర్వాతే అమ్మాలి. ఈనెల 16 నుంచి అన్ని మద్యం షాపుల్లో సురక్ష యాప్ అమల్లోకి వస్తుంది. వినియోగదారులు కూడా కొనుగోలు చేసిన సీసాలను స్కాన్ చేసి పరిశీలించాలి. ఏవైనా ఫిర్యాదులుంటే 14405 నంబరుకు కాల్ చేసి చెప్పవచ్చు. షాపులో స్కాన్ చేసిన తర్వాత దానిని బెల్టులకు పంపినా తెలిసిపోతుంది. ఎక్కడైనా బెల్టుల్లో అమ్మితే బెల్టు తీస్తాం!

**కుట్రలో భాగంగా శవ రాజకీయాలు** కుట్రలో భాగంగా శవ రాజకీయాలు మొదలుపెట్టారు. వైసీపీ ప్రభుత్వంలో 30వేల మంది నాసిరకం మద్య వల్ల తీవ్ర వ్యాధులకు గురయ్యారు. జంగారెడ్డిగూడెంలో నకిలీ మద్యం తాగి 27 మంది చనిపోతే చిన్న విచారణజరపలేదు. చివరికి మృతులకు పోస్టుమార్టం కూడా చేయించలేదు. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కారణంతో చనిపోయినా నకిలీ మద్యం వల్లే అని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో భయం, అలజడి సృష్టించి, ప్రభుత్వం విఫలమైందనే ముద్ర వేయాలనే కుట్ర చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఎవరితో లాలూచీ పడదు. నకిలీ మద్యం పేరుతో కుట్రలు చేయాలని చూస్తే సాగవు. ఫేక్ వార్తలు వ్యాప్తి చేస్తే సీరియస్ చర్యలుంటాయి. ఆ వార్తల సోర్స్‌పైనా విచారణ చేస్తాం. నిజాలు చెబితే అభినందిస్తాం.

**అదే మీకూ మాకూ తేడా** వైసీపీ హయాంలో నకిలీ మద్యంతో 27 మంది చనిపోయినా పట్టించుకోలేదు. అదే మా ప్రభుత్వంలో ఏలూరులో ఒకరు చనిపోతే వెంటనే పరీక్షలు చేయించాం. అతను ఇతర కారణాల వల్ల చనిపోయారని తేలినప్పటికీ అది నకిలీ మద్యం వల్లే అని ప్రచారం చేసి పైశాచికానందం పొందుతున్నారు. యాచకుల మరణాలనూ నకిలీ మద్యం ఖాతాలో వేసి శవ రాజకీయం చేస్తున్నారు. తప్పుచేసిన వారిలో రాజకీయ నాయకులు, అధికారులు, ఇంకా ఎవరున్నా వదిలిపెట్టం. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలని చూసేవారిని కూడా వదలం.

**నేరాల్లో ఇరుక్కున్నవారికే అలవాటు** నేరాల్లో ఇరుక్కుపోయినవారికే ఇలాంటి నకిలీ మద్యం నేరాలు చేయడం అలవాటుగా ఉంటుంది. వారు నేరం చేసి ఆ నెపం ఎదుటివారిపై మోపాలని చూస్తారు. గతంలో వివేకాహత్య కేసు ఎలా చేశారో చూశాం. ఇప్పుడు ఎక్సైజ్ మంత్రిని, కార్యదర్శిని విచారించాలని పిచ్చి డిమాండ్లు చేస్తున్నారు. నకిలీ మద్యంపై సీబీఐ దర్యాప్తు కోరడం... కేసుల డైవర్షన్ కోసం కూడా కావొచ్చు. ఎక్సైజ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలి. తప్పు చేస్తే కఠిన చర్యలుంటాయి. ఇకపై మీరు తప్పు చేయలేని విధానం తీసుకొస్తాం.

# ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం!



**విశాఖపట్నం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 12** ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామని, 2047 నాటికి విశాఖ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన అనంతరం రిషికొండలోని ఏ1 గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడున్న ఐటీ ప్రొఫెషనల్స్ కు, సీఈవోలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిజాయతీగా చెప్పాలంటే.. 1990ల్లో లో పలు ఐటీ సంస్థలు హైదరాబాద్ కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైబర్ టవర్స్ ను నిర్మించారు. దీనివల్ల అనేక సంస్థలు హైదరాబాద్ కు వచ్చాయి. హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు పైనే పట్టింది. విశాఖకు పదేళ్లకు మించి పట్టదు. అది మా కమిట్ మెంట్. కంపెనీలు తీసుకురావడం వెనుక ఉన్న శ్రమను ప్రజలు గుర్తించాలి. రాజు గారిని మొదటిసారిగా 2017లో కాలిఫోర్నియాలో కలిశాను. ఆ సమయంలోనే మొదలైంది ఈ ప్రయాణం. ఆయనను విశాఖ, ఆంధ్రప్రదేశ్ కు తీసుకువచ్చేందుకు నాకు 8 ఏళ్ల సమయం పట్టింది. పెట్టుబడుల కోసం ఇప్పుడు మనం ఇతర రాష్ట్రాలతోనే కాదు.. ఇతర దేశాలతో పోటీపడుతున్నాం. ఈ కష్టాన్ని ప్రజలు కూడా అర్థం చేసుకున్నారు.

**ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం** ఈ పెట్టుబడులు ఒక్కరోజులో రాలేదు. మంతెన రామరాజు, ఎన్ఆర్ఐ టీడీపీ నేత సాగర్ దొడ్డపనేని, కాటంనేని భాస్కర్ ఈ ప్రాజెక్ట్ ను విశాఖపట్నానికి తీసుకురావడంలో ఎంతో కీలకపాత్ర పోషించారు. ఈ ప్రాజెక్ట్ వెనుక ఎంతో మంది కృషి ఉంది. గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. విశాఖపట్నం ఏపీకి ఆర్థిక రాజధాని. ఇది మా అజెండా. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రజలు ఆ విధంగానే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. 94 శాతం సీట్లతో విజయం సాధించాం. సమర్థ పాలనకు, ఉద్యోగాల సృష్టికి, విశాఖను ఆర్థిక రాజధానిగా చేయడానికి ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు.

**విశాఖ ప్రజలు ఎప్పుడూ టీడీపీతోనే ఉన్నారు** ఈ నగరంపై నాకు ప్రత్యేకమైన ప్రేమ ఉంది. 2019లో రాష్ట్రంలో, ఇతర ప్రాంతాల్లో మేం ఓడిపోయినా విశాఖ ప్రజలు మాత్రం మాతోనే ఉన్నారు. విశాఖ ప్రజలు ధైర్యవంతులు. 2014 సమయంలో హుద్ హుద్ విపత్తు వచ్చినప్పుడు నగరం తీవ్రంగా నష్టపోయింది. అప్పుడు విశాఖ ప్రజలు నగర పునరుద్ధరణకు చంద్రబాబునాయుడు కు ఎంతో మద్దతుగా నిలిచారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కూడా నష్టాన్ని స్వయంగా చూశారు. ఇంత విధ్వంసం తర్వాత కూడా ప్రజలు చిరునవ్వుతో చేతులు ఊపుతూ స్వాగతం పలికారు. అది విశాఖ ప్రజల స్ఫూర్తి.

**భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖపట్నానికే వస్తోంది** గత 17 నెలల్లో ఏపీకి వచ్చిన 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో 50 శాతం కంటే ఎక్కువగా గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ కు వచ్చాయి. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ విశాఖకు వస్తోంది. భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖపట్నానికే వస్తోంది. దీనివల్ల శక్తివంతమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. సూపర్ సిక్స్ హామీల్లో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోంది టీసీఎస్ కు 99 పైసలకే భూమి కేటాయించారని కొంతమంది నన్ను విమర్శించారు. కొంతమంది కోర్టుకు కూడా వెళ్లారు. నేను ఇక్కడ రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదు. ఆ పార్టీ ఏం చేసిందో అందరికీ తెలుసు. ఆ నిర్ణయం వల్ల కాగ్నిజెంట్, యాక్సెంచర్, సత్వా, గూగుల్ వంటి సంస్థలు విశాఖకు వచ్చాయి. ఒక విధాన నిర్ణయం ఎన్నో మార్పులకు కారణమైంది. విశాఖకు ఇది ఎంతో కీలక సమయం. ఇది కేవలం డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే కాదు.. డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోంది. ఏపీ ఆర్థిక అజెండాకు ప్రధాని నరేంద్ర మోదీ సహకరిస్తున్నారు. కేంద్రం చేపట్టే ఆర్థిక సంస్కరణల్లో ఏపీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. విశాఖలో 3 లక్షల మంది యోగాంధ్ర నిర్వహించి గిన్నీస్ బుక్ వరల్డ్ రికార్డ్ సృష్టించాం. ఇది చూసి ప్రధాని ఆశ్చర్యపోయారు. ఇదీ విశాఖ ప్రజల నిబద్ధత.



ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగాం ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగాం. కేంద్రం స్టీల్ ప్లాంట్ కు రూ.11వేల కోట్ల సాయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల కోట్లు అందించింది. మూడు ఫర్నేస్ లు ఇప్పుడు పనిచేస్తున్నాయి. వంద శాతం సామర్థ్యంతో నడిపి ప్లాంట్ ను లాభదాయకంగా మారేలా చేస్తాం. నిధులు అడగాల్సిన అవసరం రాకూడదు. ఇదే మా లక్ష్యం. రూ.14వేల కోట్ల సాయం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించడమే కాదు.. అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం. ఇది కేవలం ఏపీ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాదు.. భారత్ ఆర్థిక వ్యవస్థకూ దోహదం చేస్తుంది. రైల్వే జోన్ సాధించాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం. ఇప్పుడు టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ఐటీ కంపెనీలు వస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో విశాఖకు మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఏ ఒక్క పెట్టుబడి పొరుగు రాష్ట్రాలకు వెళ్లకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇది తొలి అడుగు మాత్రమే. మొత్తం ఎకో సిస్టమ్ రావాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యే పెన్మత్మ విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఐటీ కమ్యూనికేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ పాల్గొన్నారు

## యువత.. పాతికేళ్ల భవిత కోరుతున్నారు

జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం చేసిన ట్వీట్ సంచలనం రేపుతోంది. ఏపీ యువత పాతికేళ్ల భవిష్యత్ కోరుతున్నారని.. ఉచితాలు, సంక్షేమ పథకాలు కాదని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. 2018 అక్టోబరు 12న పవన్ ఉత్తరాంధ్ర పర్యటనలో కొందరు యువకులతో భేటీ నిర్వహించి చర్చలు జరిపారు. అప్పటి ఫొటోను పౌరసరఫరాల మంత్రి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తాజాగా పోస్టుచేశారు. దానిని పవన్ ట్యాగ్ చేస్తూ.. 'ఏపీలో యువత సంక్షేమ పథకాలు, ఉచితాలు అడగడం లేదు. పాతికేళ్ల భవిష్యత్‌ను అడుగుతున్నారు. అందుకే తరచూ వారిని కలుస్తూ వారి కలలను నిజం చేసేందుకు కృషిచేస్తున్నా' అని ట్వీట్ చేశారు. ఇది సర్వత్రా చర్చకు దారితీసింది.

## ఎస్సారెస్పీ ఫేజ్ 2కు దామోదర్‌రెడ్డి పేరు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) ఫేజ్-2కు దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి (ఆర్డీఆర్) పేరు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఆదివారం దామోదర్‌రెడ్డి దశదిన కర్మ సందర్భంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో జరిగిన సంతాపసభకు సీఎం రేవంత్ హాజరై మాట్లాడారు. తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలు నీటి సౌకర్యం లేక ఎడారిగా మారే ప్రమాదం ఉందని, ప్రజలకు నివాసయోగ్యం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ఇచ్చిందని, దీంతో దామోదర్‌రెడ్డి ఈ ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకువచ్చి సస్యశ్యామలం చేయాలన్న ఆలోచన చేశారని తెలిపారు. ఫ్లోరైడ్ భూతాన్ని తరమడంలో దామోదర్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, శ్రీరాంసాగర్ జలాలను కరీంనగర్, వరంగల్‌తోపాటు నల్లగొండ (ప్రస్తుత సూర్యాపేట) జిల్లాకు ఇవ్వాలంటూ పోరా డారని గుర్తు చేశారు. నల్లగొండలో గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయంటే అది దామన్న వల్లేనన్నారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు దామోదర్‌రెడ్డి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎస్సారెస్పీ ఫేజ్-2కు శంకుస్థాపన చేయించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆయన క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న దామోదర్‌రెడ్డి వైఎస్సార్‌పై ఒత్తిడి తెచ్చి.. కాల్వల నిర్మాణం పూర్తిచేయించారని పేర్కొన్నారు. గోదావరి జలాల కోసం ఇంతగా పోరాడిన దామోదర్‌రెడ్డి పేరును ఆ ప్రాజెక్టుకు పెడుతూ 'ఆర్డీఆర్ ఎస్సారెస్పీ ఫేజ్-2'గా నామకరణం చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవో విడుదల చేస్తామన్నారు. దామోదర్‌రెడ్డి కుటుంబానికి 'గాంధీ' కుటుంబం అండగా ఉంటుందని, ఆర్డీఆర్ మృతి పట్ల సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే ఈ విషయం చెప్పారని తెలిపారు. దామోదర్‌రెడ్డి కుమారుడు సర్వోత్తమ్‌రెడ్డికి రాజకీయంగా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## వివేక్ వర్సస్ అడ్లూరి

మరోసారి ప్రస్తావించడమే ఇందుకు కారణమైంది. ఆదివారం నిజామాబాద్‌లో నిర్వహించిన మాలల ఐక్య సదస్సుకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, అయినా ఉద్దేశపూర్వకంగానే తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తాను మాలల కోసం పోరాటం చేస్తుంటే.. కొందరు కావాలనే కుట్రలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా తనను అవమానించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మంత్రిగా తన పని తాను చేసుకుపోతున్నానని, మంత్రి అడ్లూరి విషయంలో అనవసరంగా తన పేరును ప్రచారం చేశారని వాపోయారు. తనది మాల జాతి అంటూ మంత్రి అడ్లూరి విమర్శిస్తున్నారని, కానీ.. ఆయనను రాజకీయంగా ప్రోత్సహించింది తన తండ్రి వెంకటస్వామి (కాకా) అనే విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడుతున్నామని, తాను ఇన్‌చార్జి అయ్యాక అక్కడ కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని వ్యాఖ్యానించారు. కాగా, మంత్రి వివేక్ వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వెంటనే స్పందించారు. ముగిసిన వివాదాన్ని వివేక్ మళ్లీ తెరపైకి తెచ్చారని, ఈ అంశాన్ని ఇక అధిష్ఠానం చూసుకుంటుందని అన్నారు. ఆదివారం రాత్రి జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మాలలను గౌరవించిందెవరో అందరికీ తెలుసునని, ఎవరు ఎవరిని అవమానిస్తున్నారో చర్చకు సిద్ధమని చెప్పారు. మంత్రి వివేక్ కుమారుడిని ఎంపీగా గెలిపించింది తాము కాదా? అని ప్రశ్నించారు. గతంలో వివేక్ తండ్రి అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ ఇచ్చారనడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. "ఏదైనా మన పార్టీ నేతల సమక్షంలో అంతర్గతంగా మాట్లాడితే బాగుండేది" అని వ్యాఖ్యానించారు.

## రిజర్వేషన్ల సాధనకు బీసీ జేఏసీ

రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు ఏకమయ్యాయి. బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు 'బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (బీసీ జేఏసీ) ఆవిర్భవించింది. ఆదివారమిక్కడి ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో బీసీ-జేఏసీని ఏర్పాటు చేశారు. జేఏసీ ఛైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ ఛైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ ఛైర్మన్‌గా వీజీఆర్ నారగోని, కో ఛైర్మన్లుగా రాజారాంయాదవ్, దాసు సురేష్, సమన్వయకర్తగా గుజ్జ కృష్ణను ఎన్నుకున్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఈ నెల 13న జాతీయ రహదారుల దిగ్బంధానికి పిలుపునివ్వగా.. ఆర్.కృష్ణయ్య ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ రెండు కార్యక్రమాలను వాయిదా వేసి, 18న రాష్ట్ర బంద్‌ను చేపట్టాలని నిర్ణయించారు. కృష్ణయ్య మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లపై స్టే విధించడం ద్వారా రాష్ట్రంలోని బీసీలకు హైకోర్టు అన్యాయం చేసిందన్నారు. ఈ అన్యాయాన్ని నిరసిస్తూ బీసీలంతా రాజకీయ పార్టీలకతీతంగా ఏకమై పోరాడితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివస్తాయని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని భవిష్యత్తులో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు సాధించేదాకా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18న జరిగే బంద్‌లో బీసీలు పార్టీలకతీతంగా పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. జాజుల శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీల నోటికాడ ముద్దను పిడికెడు మంది కూడా లేని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ వ్యతిరేకులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సెగ పెట్టడానికి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. అందుకే రాష్ట్రంలోని ప్రధాన బీసీ సంఘాలు, వ్యక్తులు, శక్తులను సమన్వయం చేసుకుని బీసీ జేఏసీగా ఏర్పడినట్లు తెలిపారు. రెడ్లను రాజకీయ శత్రువులుగా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. బంద్ ఫర్ జస్టిస్ పేరిట ఈ నెల 18న జరిగే రాష్ట్ర బంద్‌తో బీసీల బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చూపుతామన్నారు.

## డిజిటల్ ప్లంబింగ్‌తో విస్తృత పెట్టుబడులు

### బెంగళూరుతో పోటీ పడేలా విశాఖ అభివృద్ధి



"డిజిటల్ ప్లంబింగ్"తో విశాఖపట్నానికి విస్తృత స్థాయిలో విదేశీ పెట్టుబడులు వస్తాయని సిఫీ టెక్నాలజీస్ ఛైర్మన్ రాజు వేగేశ్న తెలిపారు. రుషికొండ ఐటీ పార్కులో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌కు ఆదివారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. విశాఖ కాస్మోపాలిటన్ నగరమని, ప్రస్తుతం ఐటీలో ద్వితీయ శ్రేణి (టైర్-2) నగరంగా ఉందని, త్వరలో ప్రథమ శ్రేణి నగరాలతో పోటీ పడుతుందని చెప్పారు. సముద్రం అంతర్భాగం నుంచి తీసుకువచ్చే సబ్‌మెరైన్ కేబుళ్లతో విశాఖలోని సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌ను అనుసంధానం చేస్తాం. ప్రపంచంలో ఎక్కడెక్కడో ఉన్న సమాచారాన్ని ఇక్కడికి తీసుకొస్తాం. అవసరమైన రాష్ట్రాలకు, దేశాలకు పంపిస్తాం. ఇలా డేటాని పంపింగ్ చేయడాన్ని 'డిజిటల్ ప్లంబింగ్'గా వ్యవహరిస్తాం. ఇందులో విశాఖ అగ్రస్థానంలో నిలవనుంది. డిజిటల్ ప్లంబింగ్ వల్ల మరిన్ని డేటా సెంటర్లు వస్తాయి. త్వరలోనే ఒక గిగావాట్, రెండు గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లు ఏర్పాటవుతాయి. విదేశీ పెట్టుబడులు వస్తాయి. ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందుతుంది.

# నంద్యాల పట్టణంలో అంజుమన్ సంస్థ చేస్తున్న సేవలను నిరుపేద ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలి.





## సంస్థ అధ్యక్షులు ఎన్ ఎం డి ఖుదుస్ .

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణం అంజుమన్ షాదికానలో ఆదివారం పేద ముస్లిం యువతి యువకులకు సామూహిక వివాహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎన్ ఎం డి ఖుదుస్ నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష పాల్గొని ఏడు మంది నిరుపేద ముస్లిం యువతులకు వివాహం జరిపించి యువతి తల్లిదండ్రులకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజుమన్ సంస్థ నిరుపేద ముస్లింలకు అండగా ఉంటుందని సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఎంతమంది వచ్చినా వారందరికీ వివాహాలు జరిపించి 50 వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు . అదేవిధంగా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్పు పంపిణీతో పాటు మసీదులకు రంజాన్ మాసం నందు జానీ మాజ్ లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంజుమన్ సంస్థ అందిస్తున్న సేవా కార్యక్రమాలను నిరుపేద ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంజుమన్ సంస్థ సభ్యులు ఉపాధ్యక్షులు అబ్దుల్ హక్, హిదాయతుల్లా, షేక్ మొహమ్మద్ గౌస్, షేక్ మున్నా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# సమాచార హక్కు చట్టం భారత ప్రజాస్వామ్యం లో మైలు రాయి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నేడు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నంద్యాల జిల్లా కార్యాలయములో సమాచార హక్కు చట్టం 2005లిఇరవై యొవా( 20)ఆవిర్భావ దినోత్సవము సందర్భముగా ఐక్య వేదిక కార్యకర్తలకు సమాచార హక్కు చట్టం పై అవగాహన జిల్లా ఉపాధ్యక్షులు మస్తాన్ వలి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ పాల్గొని స. హ. చట్టం ప్రాముఖ్యత, ఈ చట్టం రావడానికి కృషి చేసిన మేధావుల గురించి తెలుపుతూ ఈ సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం ఏమనగా పాలనలో పారదర్శకత, అధికారులలో జవాభూదారి తనం పెరగాలన్నేదే ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. కానీ ఈ స. హ. చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వాలాదని, గత 20 సంవత్సరాల నుండీ ఏ ప్రభుత్వం ఈ సమాచార హక్కు చట్టాన్ని గురించి ప్రజలు కు అవగాహన కల్పించకపోవడముతో మా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ఆ భాద్యత తీసుకొని ప్రజలకు ఉచితంగా శిక్షణ ఇస్తూ అవగాహన పెంచుతూ ప్రజలను చట్టాల పట్ల చైతన్యం చేస్తూ వస్తున్నారని తెలిపారు.ఎంతమేరా ప్రజలు చట్టలపట్ల అవగాహన పరులు కావాలెనో అంతమేరా అవగాహన పరులు కా నందుననే చట్టాలు పూర్తి స్థాయిలో అమలు కావట్లేదని అన్నారు. దీనికి పూర్తి భాద్యత కేవలము ప్రభుత్వాలాదే, కాదు ప్రజలది కూడా, కావున ప్రజలు రాజ్యాంగం పట్ల, చట్టలపట్ల అవగాహన పరులయి ప్రశ్నించే తత్త్వం అలవడితేనే చట్టాలును అమలు చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగాలగుతామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుమల్ల రహీమ్ తెలిపారు.ఈ సందర్బంగా సమాచార హక్కు చట్టపు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుమల్ల రహీమ్, జిల్లా ఉపాధ్యక్షుడు మస్తాన్ వలి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి రహంతుల్లా, జిల్లా సాంస్కృతిక విభాగపు కన్వీనర్ శివ రామి రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు నబి రసూల్, పట్టణ ఉపాధ్యక్షులు సంజీవ రాజు, చంద్రపాల్, మహిళా విభాగపు కోశాధికారి నీలుమా, మరియు ఇసుకపల్లి మధు, పెద్ది రెడ్డి, తిరుమలేశు, హుస్సేన్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకర సమాజ నిర్మాణం సాధ్యం





## మంత్రి ఎన్ఎండి ఫరూక్

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల: గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, వాటి ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో నంద్యాల స్థానిక టేక్కే మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన 'కామధేను సిరి సంపద – నవనందుల నంద్యాల చెంత గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల సంత' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు హాజరయ్యారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించి, వాటిని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతోనే మన సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని . రసాయన ఎరువులు, పురుగుమందులు లేని ఆహారం మన ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని . రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు , రైతులు ఈ విధానంలో సాగుచేసి, ప్రజలకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలి, అని పిలుపునిచ్చారు. గో ఆధారిత వ్యవసాయం వల్ల భూసారం పెరుగుతుందని, పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా రైతులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల సాగులో ముందుండాలని ఆకాంక్షించారు.నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించడంలో మార్కెట్ యార్డు పూర్తి సహకారాన్ని అందిస్తుందని. ఈ సంత ద్వారా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించేందుకు మంచి వేదిక లభించిందని తెలిపారు.ఈ సంతలో వివిధ రకాలైన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, దేశవాళీ వంగడాలు, కాయగూరలు, చిరుధాన్యాలు, ఆయుర్వేద ఉత్పత్తులు ప్రదర్శనకు మరియు అమ్మకానికి ఉంచారు. రైతులు, స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రివర్యులు ఫరూక్ పరిశీలించి, రైతులతో, వినియోగదారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎస్.పీకే ప్రచార సాధకులు మరియు ప్రకృతి వ్యవసాయ నిపుణులు విజయరాం , నంద్యాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్ , ప్రముఖ పారిశ్రామికవేత పబ్బతి వేణు, డిపిఎం ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు యాదవ్, ఏడిపిఎం ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ అబ్దుల్ సలామ్,కామధేను సిరిసంత వ్యవస్థాపకులు కర్రెద్దుల బాలమదిలేటి, కామదేను సిరి సంత వ్యవస్థాపకుడు సుబ్బారావు , ధనుంజయ రెడ్డి, లత , అయ్యలూరు టిడిపి అధ్యక్షులు త్రిలింగేశ్వర్ రెడ్డి మరియు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతులు, ప్రకృతి వ్యవసాయ అనుభవజ్ఞులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# ప్రధాని పర్యటన ఏర్పాట్లపై నియోజవర్గ అధికారులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సన్నాహక సమావేశం.



పల్లె వెలుగు బనగానపల్లె. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎంపిడిఓ, ఏపిఓ, ఏపీఎం, ఎంఏఓ లతో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ప్రధాని పర్యటన నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ నెల 16 న కర్నూల్ లో ప్రధాని పర్యటనకు బనగానపల్లె నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చే విధముగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రధాని సభకు నియోజకవర్గం నుంచి హాజరయ్యే ప్రజలకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రధాని సభకు హాజరయ్యే వారికి రవాణా, ఆహారం, తాగునీరు వంటి సదుపాయాలు విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సభా వేదికకు ముందుగానే చేరుకునే విధంగా రవాణా ఏర్పాటు చేయాలని కోరారు.



# ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైలం నందు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.

## బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్.





పల్లె వెలుగు శ్రీశైలం. అక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.ఇప్పటికే శ్రీశైల పరిసర ప్రాంతాలలు, నల్లమల్ల అడవి ప్రాంతాలలో గ్రేహౌండ్స్ సాయిధ బలగాలు ప్రధాని పర్యటనకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ప్రధాని పర్యటించే ప్రదేశాలలో అనగా హెలిపాడ్,రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, గుడి పరిసర ప్రదేశాలు, సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

# ప్రధాని మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఈ నెల 16వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిశీలించారు..గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద సభ ప్రాంగణం ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ఈ నెల 16వ తేదిన శ్రీశైలం దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభకు రానున్నారన్నారు.. సభకు హాజరవడంతో పాటు వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్ట్ ల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు.. ఇప్పటికే ఏర్పాట్లు అని కూడా దాదాపుగా పూర్తి అయ్యాయి అన్నారు... ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతంగా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. మంత్రి గారి వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు..



# మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ ఆపాలి – డివైఎఫ్ఐ

**ఆదోని రూరల్ పల్లె వెలుగు అక్టోబర్ 12** ఆదోని మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం మండల నాయకులు శ్రీకృష్ణ అధ్యక్షతన సూపర్ బజార్ లోని సిఐటియు కార్యాలయం నందు జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పేరుతో ప్రజల సొమ్మును ప్రజల ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు ఇవ్వడం పనిగా పెట్టుకుందని విమర్శించారు.దేశంలోని ప్రతి పౌరునికి ఉచిత విద్య,వైద్యం అందించాలని రాజ్యాంగం చెబుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు నిర్లక్ష్యం చేశాయని అన్నారు. గత ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మించి 50% సీట్లు అమ్ముకోవడానికి అవకాశం కలిగిస్తే దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం ప్రభుత్వం పోరాడిందని అనేక సభలు పెడుతూ ప్రచారం చేసిందని అన్నారు. అలాంటి తెలుగుదేశం ప్రభుత్వం నేడు అధికారంలో ఉండి మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయడం అంటే రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కడమేనని మరోసారి ప్రజలను మరోసారి ప్రజలను మోసం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల ద్వారా ఉచిత వైద్య విద్య, మంచి వైద్య సదుపాయాలు వచ్చే అవకాశం ఉందని దాని ద్వారా వెనకబడిన ఆదోని అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని అన్నారు.ఇలాంటి మెడికల్ కళాశాల ప్రైవేటుపరం చేస్తున్న కూటమి ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు,ప్రజా సంఘాలు మేధావులు పెద్ద ఎత్తున




పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని పిపిపి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేద్దామని హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బీసీ వీరేష్ నాయకులు గర్జప్ప హుస్సేన్ రమేష్ పాల్గొన్నారు.

## మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ – స్పీకర్ అయనపాత్రుడు మధ్య స్నేహం 40 సంవత్సరాల మైలురాయిని చేరుకుంది.”




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయ స్పీకర్ అయ్యనపాత్ర మరియు రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మధ్య ఆత్మీయ స్నేహం ఈ సంవత్సరం 40 సంవత్సరాల మైలురాయిని చేరుకుంది . తెలుగు దేశం పార్టీ ఏర్పడినప్పటి నుండి, ఇద్దరు నాయకులు పార్టీకి అంకితభావంతో సేవ చేస్తున్నారు, ఒకరు రాయలసీమ నుండి మరియు మరొకరు ఉత్తర ఆంధ్ర నుండి, రెండు ప్రాంతాల ఐక్యతకు చిహ్నాలుగా నిలిచారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో కలిసి నిలబడింది, అనేక ఉన్నత పదవులను గెలుచుకుంది మరియు పార్టీని వీడకుండా అనేక అడ్డంకులను ఎదుర్కొంది, ప్రస్తుతం ఒకరు గౌరవనీయ స్పీకర్గా మరియు మరొకరు మంత్రులుగా ప్రజలకు సేవ చేస్తున్నారు. ఈ స్నేహం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని మేము హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలో ఈ నెల 16వ తేదిన ప్రధాన మంత్రి పర్యటించనున్న సందర్భంగా పెండింగ్ లో ఉన్న ఏర్పాట్లను ఈరోజు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద సభ ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ సభ ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పీఎం వచ్చే దారిలో బ్యారికేడింగ్ పనులను ఈరోజు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.. అదే విధంగా పార్కింగ్ ప్రదేశంలో పెండింగ్ లో ఉన్న పనులను, ఇతర రోడ్ల నిర్మాణ పనులను కూడా పూర్తి చేయాలన్నారు....జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సభ ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు...కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి భరత్ గుప్తా, శౌర్యమాన్ పటేల్, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, తదితరులు పాల్గొన్నారు...



## పత్తికొండలో సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... పత్తికొండ లో 41 మందికి సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా మంజూరైన రూ.35 లక్షలను ఎం.ఎల్.ఏ శ్యామ్ కుమార్ తో కలిసి ఆయన పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు..

## దశాబ్ద ఐక్యత భవిష్యత్తు పోరాట సభకు రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నాగభూషణం

దశాబ్ద ఐక్యత భవిష్యత్తు పోరాట సభ సభకు హాజరు అయినటువంటి రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నాగభూషణం మండల విద్యా కార్యాలయ ఆఫీస్ సబార్డినేటర్ యూనియన్ ఈ కార్యక్రమం విజయవాడలోని మాకినేని బసవ పున్నమ్మ ఫంక్షన్ హాల్ లో ఈరోజు జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ సభ్యులు మరియు రాష్ట్ర సభ్యులు అందరూ పాల్గొన్నారు ప్రధాన డిమాండ్లు ప్రభుత్వానికి వివరించడం జరిగింది. ఒకటి సమాన పనికి సమాన వేతనం రెండు హెచ్ఆర్ పాలసీ మూడు ఉద్యోగ భద్రత మొదలైన అంశాలు ఈ కార్యక్రమంలో సవివరంగా చర్చించడం అయినది రాష్ట్ర సలహా సభ్యులు అందరూ అక్కడ పాల్గొనడం జరిగింది రాష్ట్రంలో నంద్యాల నాగభూషణం చేసిన సేవలు గాను చిరు సత్కారం మెమొంటో ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జేఏసీ చైర్మన్ కాంతారావు గారు గౌరవ సభ్యులు ఏవి నాగేశ్వరావు గారు జనరల్ సెక్రెటరీ శ్రీమతి కళ్యాణి గారు వారి చేతులమీదుగా నంద్యాల నాగభూషణం కు మెమొంటేను ఇచ్చి సత్కరించడమైనది

# నేటి పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదోని

## ఆదోని పట్టణ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సదస్సు..

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్** కర్నూలు జిల్లాలోని ఆదోని మొదటి మున్సిపాలిటీ దాదాపు 160 సంవత్సరాలు చరిత్ర కలిగి, పత్తి, వేరుశనగ పంటలకు ప్రసిద్ధిగాంచిన ఆదోనిలో ఒక్కపుడు మూడు స్పిన్నింగ్ మిల్లులు, ఐదారు పెద్ద ఆయిల్ ఫ్యాక్టరీలు, వందల సంఖ్యలో జన్నింగ్, ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలు ఉండటంతో వేలాదిమందికి ఉపాధి దొరికేది ఒకప్పుడు ఆదోని నిత్య కళ్యాణం మాదిరిగా కలకలాడుతూ రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన ఆదోని నేటి పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదోని ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ తెలిపారు. ఆదోని పట్టణ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి లక్ష్మన్న అధ్యక్షతన సదస్సు జరిగింది.సదస్సు నుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, జిల్లా సీనియర్ నాయకులు రామాంజనేయులు, వీరు మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల ఎన్నికైన ప్రజాప్రతినిధులు వల్ల పరిశ్రమలు మూతపడటంతో వేలాది మంది ఉపాధి కోల్పోయారని వారు తెలిపారు.కొత్త పరిశ్రమల ఏర్పాటుకు కనీసం ప్రయత్నం కూడా చేసిన పాపాన పోలేదని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఆదోని పట్టణ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని వారు తెలిపారు. కావున ఇప్పటికైనా ఆదోని పట్టణ సమగ్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణం,నిర్వహణ, ప్రభుత్వమే నిర్వహించాలి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు, స్త్రీల, చిన్నపిల్లల ఆసుపత్రులను జిల్లా స్థాయి హాస్పిటల్ గా అప్ గ్రెడ్ చేస్తూ అన్ని రకాల జబ్బులకు వైద్యుల నియమించి, మెరుగైన వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రి నందు సిటి స్కానింగ్ కేంద్రాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించి వ్యాపారులకు కేటాయించాలని వారు కోరారు. పట్టణం నడిబొడ్డున ఉన్న కూలడానికి సిద్ధంగా ఉన్న పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వారు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పెండింగ్ లో ఉన్న బైపాస్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి. పట్టణంలో మంచినీటి సమస్య




పరిష్కారం కొరకు ప్రధానంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలి. పట్టణంలో ఆహ్లాదకరమైన పార్కులు ఏర్పాటు చేయాలి. పార్కులలో కనీస సౌకర్యాలు కల్పించి,చిన్నపిల్లల ఆటల, పరికరాలు ఏర్పాటు చేయాలి. టిడ్కో గృహాల పనులు వెంటనే పూర్తి చేసి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, ముక్కన్న, పట్టణ కమిటీ సభ్యులు వీరేష్, వెంకటేష్, నాగరాజు, అజీమ్ ఖాన్, నాగేంద్ర, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, మునెప్ప, నాయకులు ఏక్బాల్, మల్లయ్య నాగరాజు,మనోహర్,శివ,ఈరప్ప,సంజయ్,మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి..



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అక్టోబర్ 13 వ తేదీన సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లా అధికారులు, ఉద్యోగులు ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమైనందున కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం రద్దయిందని, ప్రజలు ఈ విషయం గమనించగలరని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సూపర్ జిఎస్టి ఆరోగ్యం జీవితం కోసం ఆదా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్** : భారత ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణ లు తీసుకొని వచ్చింది. 2017 వ సంవత్సరంలో జిఎస్టి వచ్చినప్పటి నుండి ఇది ప్రజలకు నేరుగా లాభం చేకూర్చించే పెద్ద మార్పు అని దీని ఉద్దేశం. మందుల ధరలు తగ్గించడం, ఆరోగ్య సేవలు చవుకగా చేయడం ప్రతి కుటుంబం భీమా సౌకర్యం పొందేలా చేయడం దీని ముఖ్య ఉద్దేశం. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రాణ రక్షక మందుల ధరలు తగ్గుతాయి. ఆరోగ్య జీవిత బీమా తీసుకోవడం సులభం అవుతుంది. ఆసుపత్రులు ల్యాబ్ లు పరికరాలు చవుకగా తెచ్చుకోగలరు. ప్రజల ఆరోగ్యం ఫిట్నెస్ పై అవగాహన పెరుగుతుంది. పొగాకు, కూల్ డ్రింకులు, సోడాలపై మాత్రం అధిక పన్ను అలాగే ఉంటుంది. సూపర్ జిఎస్టి కారణంగా మందులపై కూడా పెద్ద తగ్గింపు ఉంటుంది. సాధారణ మందులు పాత జిఎస్టి 12 శాతం ఉండగా ఐదు శాతం వరకు ప్రాణ రక్షక మందులు 12 శాతం ఉండగా ప్రస్తుతం జీరో శాతం, టెస్టింగ్ కిట్లు 12 శాతం ఉండగా ఐదు శాతం, వైద్య ఆక్సిజన్ లు 18 శాతం ఉండగా ప్రస్తుతం ఐదు శాతం వరకు తగ్గించారు. క్యాన్సర్ బ్లడ్ ప్రెషర్ షుగర్ గుండె సమస్యలు మూత్రపిండ వ్యాధులు వంటి దీర్ఘకాలిక రోగాలకు చికిత్సకు ఉపయోగించే మందులపై జిఎస్టి 12 శాతం నుండి ఐదు శాతం వరకు తగ్గింది అరుదైన వ్యాధులు అవయవ మార్పిడి వంటి చికిత్సలలో ఉపయోగించే 36 ప్రాణ రక్షక మందులపై జిఎస్టి పూర్తిగా రద్దు అయింది.

## ఈ నెల 13న ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ.

### సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఈ నెల 13న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్లో %ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్సైట్లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## 16వ తేదీ కర్నూల్ లో జరిగే ప్రధాని మోడీ సభను విజయవంతం చేద్దాం

### బిజెపి ఆదోని రూరల్ మండల అధ్యక్షులు బి.ఉషా రాజు




**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 12** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో, ఈ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ ఆదోని రూరల్ మండలం అధ్యక్షులు బి.ఉషా రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి మోదీ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. మొట్టమొదటిసారిగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్నారు.అనంతరం, కర్నూలులో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొని, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ప్రజా సంక్షేమంపై రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వనున్నారు.జీఎస్టీ సరళీకరణ ద్వారా ధరలు తగ్గడం ప్రజలకు ఉపశమనం కలిగించిందని ఆయన కొనియాడారు. ఆదోని నుండి భారీగా జన సమీకరణ ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం నుండి దాదాపు 20 వేల మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఈ చారిత్రాత్మక సభలో పాల్గొంటారని నాగార్జున తెలిపారు. బీజేపీ కార్యకర్తలు, ప్రజలు అందరూ ఈ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వేంపల్లె ఉర్దూ కళాశాల అభివృద్ధి, మర్కస్ మసీద్ రక్షణ కొరకు మంత్రి ఫరూక్ కు వినతిపత్రం అందజేసిన మసీద్ కమిటీ సభ్యులు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** కడప జిల్లాలోని వేంపల్లె ప్రాంతంలో గల ఉర్దూ కళాశాల అభివృద్ధి, మరియు మర్కస్ మసీద్ రక్షణ, అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి వేంపల్లె మసీద్ కమిటీ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మసీద్ కమిటీ సభ్యులు షేక్ ఇబ్రహీం, ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కలిసి వేంపల్లె ఉర్దూ కళాశాల అభివృద్ధి ఆవశ్యకతను, అలాగే మర్కస్ మసీద్కు రక్షణ కల్పించి, దాని అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు . ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ఈ విషయంపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## సుంకులమ్మ దేవాలయ నిర్మాణానికి రెండు లక్షలు విరాళం,,,,,

**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 12** నందవరం మండలంలో ముగతి గ్రామం నందు శ్రీ సుంకులమ్మ దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన భీమ్ రెడ్డి కుమారుడు రంగారెడ్డి రెండు లక్షలు విరాళాన్ని ఆదివారం గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈరన్న గౌడు,సోమ శంకర్ రెడ్డి,విరుపాక్షి రెడ్డి,భార్గవ్ యాదవ్,రాఘవరెడ్డి, ఉరుకుందురెడ్డి,సోమేశ్, తారకరాముడు,సోమనాథ్,నాగిరెడ్డి, హనుమంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 13 వ తేదీన జిల్లా పోలీసు కార్యాలయంలో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ )కార్యక్రమం తాత్కలిక రద్దు.

### జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ .



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో అక్టోబర్ 13 వ తేదీ సోమవారం జరగవలసిన" ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్) కార్యక్రమము"ను కొన్ని అనివార్య కారణాలవల్ల తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం(అక్టోబర్ 20 వ తేది ) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## రేపటి 'ప్రజా ఫిర్యాదుల స్వీకరణ' రద్దు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పర్యటన నేపథ్యంలో నగరపాలక అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమైనందున సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు తమ స్థానిక సమస్యలు లేదా ఫిర్యాదులను కేఎంసీ హెల్ప్‌లైన్ నంబర్ 7422992299 కు వాట్సాప్ లేదా కాల్ ద్వారా తెలియజేయవచ్చని సూచించారు. తదుపరి సోమవారం నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్‌యస్) కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని, నగర ప్రజలు గమనించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఏపీ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ ను కలిసిన మైనార్టీ రైట్స్ పోరం ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ ని కలిసిన మైనారిటీ రైట్స్ ఫోరం ప్రెసిడెంట్ షేక్.దస్తగిరి మరియు అధికార ప్రతినిధి డా. షేక్ ఇబ్రహీం మంత్రి ని కలిసి మైనారిటీ సబ్సిడీ రుణాలు, ముస్లిం పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు మరియు వక్ఫ్ బోర్డ భూముల పరిరక్షణ గురించి, వక్ఫ్ బోర్డు స్థలాల సమస్యలపై చర్చించారు. వేంపల్లె ఉర్దూ కళాశాలకు సంబంధించిన విద్యార్థినుల ప్రొటెక్షన్ మరియు కళాశాల డెవలప్మెంట్ అంశాలపై ప్రస్తావించారు. ముఖ్యంగా కడప టౌనులో అమీన్ పీర్ దర్గా ( పెద్ద దర్గా ) వక్ఫ్ బోర్డు పరిధిలో ఉంది. కావున అమీన్ పీర్ దర్గాకు సంబంధించిన ఏ ఉత్సవమైన వక్ఫ్ బోర్డు అనుమతితో జరగాలని అన్నారు. ఇదివరకు ఇతరులు వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా ఇష్టానుసారంగా పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాన్ని నిర్వహించి అందినంతా దోచుకుతిన్నారని తెలిపారు. కావున వక్ఫ్ బోర్డు అధీనంలో ఉన్న పెద్ద దర్గా ( అమీన్ పీర్ దర్గా ) ఉరుసు ఉత్సవాలు బహిరంగా టెండర్లు నిర్వహించి, బహిరంగంగా టెండరు అనుమతి పొందినవారికి అనుమతి ఇచ్చి, వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని పెంచండని మైనారిటీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు షేక్. దస్తగిరి, అధికార ప్రతినిధి డా. షేక్ ఇబ్రహీం, ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జాకీర్ మౌలానా మరియు ఆళ్లగడ్డ ముస్లిం జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్రఫ్ అలీఖాన్, సల్ఫియా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ సయ్యద్ అన్వర్, అల్ ఇండియా ముస్లిం సేవా సమితి చాంద్ బాష, మైనారిటీ వెల్ఫేర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం, అడ్వైజర్ మస్తాన్ వల్లి మరియు మైనారిటీ రైట్స్ ఫోరం నాయకులు షేక్. గౌసుల్లా, వెంకట రమణ పలు అంశాలపై మంత్రి కి విన్నవించడం జరిగింది. వెంటనే ఈ సమస్యలను పరిష్కారమిస్తామని మంత్రి ఫరూఖ్ హామి ఇవ్వడం జరిగింది. మైనారిటీ మంత్రి ఫరూఖ్ కూటమి ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన వాగ్దానాలను తప్పక నేరవేస్తామని కూడా మరొక హామిని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ని మైనారిటీ రైట్స్ ఫోరం వారు పూలబోకేతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## మోడీ సభకు భారీగా తరలి రావాలి: గౌరు చరిత రెడ్డి పిలుపు

### సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై కర్నూలులో సన్నాహక సమావేశం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలులో జరగబోయే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ వారి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పాణ్యం శాసనసభ్యురాలు, అసెంబ్లీ కమిటీ చైర్ పర్సన్ గౌరు చరిత రెడ్డి ప్రజలకు మరియు కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోడీ కర్నూలుకు విచ్చేస్తున్న సందర్భంగా, కర్నూలు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

**ఇంచార్జిలు, ఉద్యోగులతో సమావేశం:** కల్లూరు అర్బన్ పరిధిలోని 16 వార్డుల ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, పొదుపు ఐక్య సంఘం మహిళలు, సచివాలయ ఉద్యోగులతో గౌరు చరిత రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానం మరియు ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పొదుపు పథకాల గురించి ప్రధాని మోడీ సందేశం ఇవ్వనున్నారు. ఈ చారిత్రక సభకు నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా మహిళలు, పెద్ద సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలి" అని ఉద్ఘాటించారు.

**పాల్గొన్న ప్రముఖులు:** ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి పాల్గొని, ప్రధాని మోడీ సభ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కూటమి పార్టీల (టీడీపీ, జనసేన, బీజేపీ) నాయకులు, పొదుపు మహిళా సంఘాల సభ్యులు మరియు సచివాలయ ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై, సభ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి పర్యటన నేపథ్యంలో, కౌన్సిల్ హాల్‌లో ఏర్పాట్లు, జన సమీకరణ, రవాణా అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సభ కర్నూలు జిల్లా రాజకీయాల్లో కొత్త ఉత్తేజాన్ని నింపనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లెల్ల శ్రీదేవి ని ఘనంగా సన్మానించిన నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లెల్ల శ్రీరాములు సతీమణి జిల్లెల్ల శ్రీదేవికి నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, త్యాగరాజు స్వామి దేవస్థానం చైర్మన్ ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానం పాలకమండలి చరిత్రలో ఒక రజక మహిళకు (జిల్లెల్ల శ్రీరాములు సతీమణి జిల్లెల్ల శ్రీదేవి) పాలక మండలి సభ్యురాలుగా నియమించడం ఇదే మొదటిసారి అని అన్నారు. ఆ పరమేశ్వరుడికి సేవ చేసుకునే అవకాశం రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లెల్ల శ్రీదేవి శ్రీశైలం దేవస్థానం ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని, మంచి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆకాంక్షించారు. అనంతరం నాయి బ్రాహ్మణ మిత్రులు తిరుపతయ్య, పెద్ద రాంపుల్లయ్య, రామ మద్దయ్య విశ్వనగర్ టీడీపీ ఇంచార్జ్, జిల్లెల్ల చిన్న రాంపుల్లయ్య ప్రెసిడెంట్, దుర్వేసి వెంకటేశ్వర్లు (ప్రెసిడెంట్) లు దుశాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈనెల 18న శ్రీ ధన్వంతరి మహర్షి జయంతిని పురస్కరించుకొని నంద్యాల శ్రీ త్యాగరాజ స్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం నిర్వహించే నాదస్వరం విద్వాంసులకు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ధన్వంతరి వైద్యులకు, వచ్చిన అతిథులకు గౌరవ సన్మానం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## ప్రధాని పర్యటనలో సమర్థవంతంగా పనిచేయండి

### అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోండి నగరపాలక అధికారులకు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఈ నెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నగరపాలక అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. ఆదివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా రహదారుల మరమ్మత్తు పనులు, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు, సైన్ బోర్డులు, దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య చర్యలు, మొబైల్ టాయిలెట్లు, స్నాక్స్ మరియు హెల్ప్ డెస్క్ ఏర్పాట్లపై పూర్తి స్థాయి దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా నగరంలో సుందరీకరణ, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.ప్రతి విభాగం అధికారులు తమ పనులు సమయపాలనతో పూర్తి చేసి, సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. అలాగే ఇతర నగరాల నుండి వచ్చే మున్సిపల్ ఉన్నతాధికారులు, కమిషనర్లు, పారిశుద్ధ్య సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వసతి, ఆహారం, రవాణా వంటి అవసరమైన సౌకర్యాలు సమకూర్చాలని సూచించారు. సమీక్ష సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌చార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయి దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ల నిరసన



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నారు. దళితుడైన బిఆర్ గవాయి దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం జీర్ణించుకోలేని దేశంలో కొందరు అగంతకులు అధర్మ వాదులు కు కళ్ళు మంట అయినట్లుగా ఉందని అన్నారు. చీఫ్ జస్టిస్ గవాయి తండ్రి నుండి మొదలు తనవరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని గుండె నిండా నింపుకున్న వారు అనేది వారి గత చరిత్ర సాక్ష్యంగా నిలబడిందని అన్నారు. పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం జరగబోయే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయాలని బండి ఆత్మకూరు మండలంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకట సుబ్బన్న మాదిగ పిలుపునిచ్చారు. ఈనెల 17వ తేదీన నంద్యాల ఆత్మకూరు హైవే పై నిరసనగా ధర్నా చేపడతామని అక్కడి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎంఆర్ఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డాకుల శివ మాదిగ ఉపాధ్యక్షుడు చిన్న సుబ్బరాయుడు, ఉపాధ్యక్షుడు ఆర్ నాగన్న, మాదిగ పుల్లయ్య మాదిగ, అడ్డాకుల హరి మాదిగ, పాపయ్య మాదిగ, మునిస్వామి మాదిగ, మద్దిలేటి మాదిగ, వీర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు: డా. వసీం

### ప్రతి ఒక్కరూ తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి జలదుర్గంలో మౌర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంబీ 250 మందికి పరీక్షలు, మందుల పంపిణీ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మారుతున్న వాతావరణం, జీవన శైలి కారణంగా ప్రజలు ఆరోగ్యం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేయకుండా తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మౌర్య హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వసీం అన్నారు. మౌర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**శారీరక వ్యాయామం తప్పనిసరి:** కాలుష్యం, వాతావరణ మార్పులతో పాటు నేటి ఆధునిక జీవనశైలిలో వచ్చిన మార్పుల కారణంగా ప్రజలు అనేక రకాల రోగాల బారిన పడుతున్నారని డాక్టర్ వసీం ఆందోళన వ్యక్తం చేశారు. "కొన్ని వ్యాధులు లక్షణాల రూపంలో బయటపడితే, మరికొన్ని రోగాలు కేవలం వైద్య పరీక్షల ద్వారానే బయటపడతాయి" అని ఆయన తెలిపారు. ముఖ్యంగా శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల ఊబకాయం, రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి వ్యాధులు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయని హెచ్చరించారు.ఈ పరిస్థితుల్లో ప్రజలందరూ మంచి, పోషకాహారం తీసుకోవడంతో పాటు, ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి అన్నారు. అలాగే, ప్రతి ఒక్కరూ తరచుగా బీపీ, షుగర్ పరీక్షలతో పాటు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి ఏటా ఒకసారి మొత్తం శరీర పరీక్షలు (%ఖీబశ్రీశ్రీ దీశీఎం జష్ట్రవషఎబజూం%) చేయించుకోవడం ద్వారా ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందస్తుగా గుర్తించి, చికిత్స తీసుకునే అవకాశం ఏర్పడుతుందని సూచించారు.

**250 మందికి ఉచిత సేవలు:** ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామంలోని 250 మందికి పైగా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. వీరికి ఉచితంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరం అయిన వారికి డాక్టర్ల సూచనల మేరకు ఉచితంగా మందులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గ్యాస్ట్రో అండ్ జనరల్ సర్జన్ డాక్టర్ వసీం, ప్రముఖ కంటి వైద్యురాలు డాక్టర్ సౌజన్య, డాక్టర్ రవి, డాక్టర్ ఇర్ఫాన్ తో పాటు మౌర్య హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు.

## అహోబిల మఠం 46వ పీఠాధిపతికి ఘనంగా వీడ్కోలు...

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 12 ఆళ్లగడ్డ మండలం అహోబిలం క్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పవిత్రోత్సవాలలో పాల్గొనేందుకు గత 10 రోజుల క్రితం అహోబిలం విచ్చేసిన మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి పవిత్రోత్సవాలు ముగియడంతో ఆదివారం చెన్నైకి తిరుగు ప్రయాణ మయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శ్రీ స్వామి వాహనానికి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వెల్దండ మండల మాజీ ఉప సర్పంచ్.. చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి (49) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. శ్రీనివాస్ రెడ్డి మరణం వార్త తెలుసుకున్న జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మృతుని కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీనివాస్ రెడ్డి మొదటి నుంచి బిజెపి పార్టీలో కొనసాగుతున్నారని ఆయన మరణం బీజేపీ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆచారి తో పాటు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కురిమిద్దె యాదగిరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు.శ్రీనివాస చారి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు బెక్కరి సురేష్ రెడ్డి, పలువురు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయుల.. జన్మదిన వేడుకలు



వెల్దండ అక్టోబర్ 12 , పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రంలో టి యు డబ్ల్యు జే యు మండల అధ్యక్షుడు మిరియాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి శ్రీనివాసులు ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం .భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ లు పాల్గొని వారిని శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భూమాఫియా నేతకు అడ్డుకట్ట వేయాలి..?

### పేదప్రజలకు న్యాయం చేకూర్చాలి
### కూటమినుండి బహిష్కరించాలి
### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
### ఇదే మా నినాదం



**ఒంటిమిట్ట అక్టోబర్ 12 పల్లెవెలుగు ప్రతినిధి:** భూములు లేని నిరుపేదలు అనేకమంది ఒంటిమిట్ట మండల పరిధిలో ఉన్నారని, అయితే భూకబ్జాదారుల కోరల నుంచి ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయన్న ఆవేదన వ్యక్తమైంది. ఈ పరిస్థితిని సమూలంగా మార్చేందుకు ప్రభుత్వం, ముఖ్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఒంటిమిట్ట భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు పల్లెవెలుగు పత్రికతో ప్రత్యేకంగా మాట్లాడుతూ తెలిపారు. “కూటమి కూటమి అంటూ కూటమి పేరు చెప్పుకుంటూ భూకబ్జాలు చేసేవారు మరియు వైసిపి నాయకులకు అండ దండలు అందిస్తున్న నాయకులు కూటమి ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. ఇలాంటి నాయకులను పార్టీ నుంచి వెంటనే బహిష్కరించాలి. నిజమైన కూటమి స్ఫూర్తి ప్రజల సంక్షేమం కోసం ఉండాలి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు,” అని ఆయన తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. భూములపై అవకతవకలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతంగా మండలంలోని గొల్లపల్లి గ్రామంను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఇటీవల సర్వే నంబర్ 78లో సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు వివరించారు. “ఈ భూములు నిజానికి పేదలకు పంపిణీ చేయాల్సినవే. కానీ నాయకుల ఒత్తిడికి లోనై స్థానిక అధికారులు కూడా మౌనం వహిస్తున్నారు. ఇది సహించరాని విషయం,” అని భాను ప్రకాష్ రాజు అన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి, అలాగే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. భూములను కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి, వాటిని తిరిగి ప్రభుత్వము స్వాధీనం చేసుకొని పేదలకు



ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తాం అని స్పష్టం చేశారు. మండల పరిధిలోని పలు పంచాయతీలలో కూడా ఇటువంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. “ ప్రభుత్వానికి నిజమైన సమాచారం అందేలా %దీజీ% స్థానిక నాయకత్వం సర్వే చేపడుతుంది. పేదల భూములు పేదలకే రావాలి,” అని ఆయన నొక్కి చెప్పారు. చివరిగా భాను ప్రకాష్ రాజు ప్రజలకు పిలుపునిస్తూ %–% “ఎవరైనా భూములను కబ్జా చేస్తున్నట్లు గమనించినా, నిస్సంకోచంగా సమాచారాన్ని ఇవ్వండి. భూమి మాఫియా, రాజకీయ ముసుగులో ఉన్న భూకబ్జాదారులు ఎంత బలవంతులు అయినా ప్రజా పోరాటం ముందు నిలవలేరు,” అని హెచ్చరించారు.

## ప్రధాన మంత్రి సభ ఏర్పాట్లపై చర్చబీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ మర్యాదపూర్వక కలయిక



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నన్నూరు రాజమయూరి గ్రీన్ హిల్స్ వద్ద జరగనున్న ‘సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్’ కార్యక్రమం కోసం భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ రాష్ట్రానికి విచ్చేయనున్నారు. ఈ సభ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు విచ్చేసిన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు.

**స్టేట్ గెస్ట్ హౌస్‌లో భేటీ:**ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన సన్నాహక సమావేశాలు, ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం స్టేట్ గెస్ట్ హౌస్‌లో బస చేసిన పార్టీ అధ్యక్షుడు శ్రీ పల్లా శ్రీనివాస్ రావు వారిని కమ్మరి పార్వతమ్మ కలిశారు.ఈ సందర్భంగా, ప్రధాని మోడీ సభ విజయవంతం చేయడానికి విశ్వబ్రాహ్మణ వర్గం తరపున అందించే సహకారం గురించి ఆమె పల్లా శ్రీనివాస్ రావు వివరించారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం కోసం కార్పొరేషన్ చేపడుతున్న కార్యక్రమాల గురించి కూడా సంక్షిప్తంగా చర్చించినట్లు తెలిసింది.పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి వస్తున్న మద్దతును అభినందించారు. ప్రధాని సభకు పెద్ద ఎత్తున హాజరు కావాల్సిందిగా కమ్మరి పార్వతమ్మ సూచించారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

## గ్రామ సేవకుల మహా ధర్నాను జయప్రదం చేయండి

### విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయండి సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు.




**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 12** విజయవాడలో ఈనెల 15వ తేదీన జరుగు గ్రామ సేవకుల మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గ్రామ సేవకుల సంఘం గౌరవ అధ్యక్షులు బి రామాంజనేయులు కోరారు విజయవాడలో ఈనెల 13 14 తేదీలలో దీక్షలు 15వ తేదీన మహా ధర్నా జయప్రదం కొరకు ఆదోని సిఐటియు కార్యాలయం దగ్గర గ్రామ సేవకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య అధ్యక్షతన విసతృ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పే స్కేల్ అమలు చేయాలని కోరారు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని డి ఏ లను జీతం లో కలపాలని నామినీ లను వీఆర్ఏలుగా గుర్తించాలని కోరారు వీఆర్వో అటెండర్ వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్ తదీతర పోస్టులలో 70 శాతం వీఆర్ఏలకు కేటాయించాలని డిమాండ్ చేశారు డిమాండ్ల సాధన కొరకు జరుగుతున్న ఆందోళనలో వీఆర్ఏలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ సమావేశంలో కోసిగి మండలం నాయకులు రాజు శాంతి రాజు కౌతాళం మండల నాయకులు నాగరాజు పెద్ద కడుబూరు మండల నాయకురాలు హైమావతి గోనెగండ్ల మండలం నాయకులు రంగన్న అలాగుంద మండల నాయకులు తిక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన “క్రాంతి”ని, సన్మానించిన దళిత నేతలు,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 12** ఎమ్మిగనూరు పట్టణం, డా. బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ నందు నివాసం ఉండుచున్న ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్ యస్.రాజేష్ బాబు కూతురు యస్.క్రాంతి, 2025 నీట్ ఫలితాల్లో నెల్లూరు నగరంలో నారాయణ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి ఛైర్మన్ కదిరికోట ఆదెన్న,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్.సి.సి) జిల్లా నాయకులు కదిరికోట వెస్లీ సునీల్,ఉపాధ్యాయులు బి. జ్ఞాన ప్రకాష్ లు ఆదివారం వారి గృహానికి వెళ్లి క్రాంతికి అభినందనలు తెలియజేశారు. ముందుగా శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించి,భారత రాజ్యాంగ నిర్మాత,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.చిత్రపటంను అందజేశారు.చదువుకు పేదరికం అడ్డు కాదని ఎంబీబీఎస్ సీటు సాధించిన క్రాంతి నిరూపించిందన్నారు. కూతురు చదువు కోసం శ్రమించి ఫలితాలు సాధించడానికి కృషిచేసిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. కోర్సు పూర్తయిన తర్వాత పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటుతాం.. ఎట్టి. ఆంజనేయులు



**కల్వకుర్తి ,అక్టోబర్** కల్వకుర్తి మండల కేంద్రంలో అసెంబ్లీ బహుజన సమాజ్ పార్టీ సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్ అడ్వకేట్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి.ఆంజనేయులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో జెడ్పిటిసి,ఎంపీటీసీ,సర్పంచ్, వార్డ్ మెంబర్ స్థానాల్లో బీఎస్పీ అభ్యర్థులను బరిలో ఉంచుతామని తెలిపారు. సీనియర్ దళిత ఐపీఎస్ అధికా రి కుల వివక్ష వేధింపులు భరించలేక తన తుపాకీతో తనే కాల్చుకోవడం, దళిత సిజెఐ పై దాడి కి పూనుకోవడం లాంటి సంఘటనలు ఇంకా కులవివక్షత కు అద్దం పడుతున్నాయని, దేశంలో పూర్తిగా వివక్ష, అసమానతలను పాలక పార్టీలు రూపుమాపాలని డిమాండ్ చేశారు. ఈ సమాజంలో మనిషిని మనిషిగా చూడలేనివారు మనుషులే కారని మండిపడ్డారు. బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించడమే సకల సమస్యలకు పరిష్కారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, మాజీ రాష్ట్ర ఈసీ నెంబర్ పృథ్వీరాజ్, జిల్లా ఇన్చార్జ్ లు బీసమోళ్ల యోసేపు, కళ్యాణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ఆంజనేయులు, నాయకులు కృపానందం, మహేష్, రమేష్, శేఖర్, సుభాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడు లో ముందస్తు దీపావళి వెలుగులు

### సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప కృషితో గ్రామం ప్రకాశవంతం ప్రజల హర్షం
### ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
### గ్రామ పంచాయితీ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప



**శిరివెళ్ళ : పల్లె వెలుగు** మండల పరిధిలోని కోటపాడు గ్రామం కొత్త వెలుగులతో నిండిపోయింది. గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో కృషి చేస్తున్న సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప ఆధ్వర్యంలో గ్రామంలో వీధి దీపాల మరమ్మత్తు పనులు పూర్తి చేసి , 15 కొత్త విద్యుత్ వీధి దీపాలను అమర్చడం ద్వారా గ్రామం మొత్తం దీపావళి వేడుకలను తలపించేలా ప్రకాశవంతంగా మారింది.గ్రామంలో కొన్ని రోజులుగా కొన్ని వీధి దీపాలు చెడిపోయి ఉండడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వల వల్ల మరియు చీకటి కారణంగా విషపూరుగులు , పాములు వంటి వాటి ఉనికి పెరగడంతో ప్రజల ఆందోళన మరింతగా పెరిగింది. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ హుస్సేన్ బి గురప్ప తక్షణమే చర్యలు తీసుకొని గ్రామ పంచాయతీ నిధుల ద్వారా కొత్త విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప మాట్లాడుతూ... ప్రజల భద్రతే నా మొదటి కర్తవ్యమని , చీకటితో బాధపడుతున్న ప్రజలకు వెలుగు చూపించడం కూడా సేవలో భాగమేనని సర్పంచ్ హుస్సేన్ బి గురప్ప అన్నారు.కోటపాడును జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం పూర్తి అయిన వెంటనే గ్రామం మొత్తం ప్రకాశవంతంగా మారడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీపావళి వేడుకల ముందుగానే తమ గ్రామం కాంతుల హరివిల్లు లాగా మెరిసిపోవడం పట్ల గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గ్రామస్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం హుస్సేన్ బి గురప్ప సర్పంచ్‌గా ఉన్నప్పుడు తరచుగా కనిపించే దృశ్యమని గ్రామ పెద్దలు చెప్పారు.సర్పంచ్ సూచనలతో గ్రామంలోని ప్రతి వీధిలో విద్యుత్ దీపాల అమరిక పనులు సమర్థవంతంగా పూర్తి అయ్యాయని వారన్నారు. గ్రామ అభివృద్ధి , శుభ్రత , విద్యుత్ సౌకర్యాలు , తాగునీటి సరఫరా వంటి పలు రంగాల్లో ఆయన చూపిన చొరవ గ్రామంలో కొత్త మార్పులకు దారితీసిందని వారు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా గ్రామ సుందరీకరణ కోసం పలు కార్యక్రమాలను ప్రారంభించిన హుస్సేన్ బి గురప్ప తో పాటు గ్రామంలోని ప్రతి యువ పౌరుడు గ్రామాభివృద్ధిలో భాగస్వామి కావాలని పెద్దలు పిలుపునిచ్చారు. ప్రతి చిన్న మార్పు కూడా సమష్టిగా కలిస్తే పెద్ద విజయానికి దారి తీస్తుందన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం , వాటిని పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకోవడం ద్వారా హుస్సేన్ బి గురప్ప సర్పంచ్‌గా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని అన్నారు. ఇప్పుడు ఆయన కృషితో కోటపాడు గ్రామం చీకటిని దూరం చేసి , నిజమైన అర్థంలో వెలుగుల దీపావళి పండుగను ముందుగానే జరుపుకుంటోందని గ్రామస్తులు అన్నారు.

## ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**ఆమనగల్లు అక్టోబర్ 12, పల్లె వెలుగు దినపత్రిక:** ఆమనగల్లు మండల కేంద్రంలో బిజెపి ఓటు చోరీకి పాల్పడిందని, కేంద్ర ఎన్నికల బీజేపీ అనుబంధం పనిచే స్తుందని సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితుడు , కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డి ఆరోపించారు. బిజెపి ఓటు చోరీకి అడ్డుకట్ట వేసేందుకు దేశవాప్తంగా ఓటు చోరీకి 5 కోట్ల మంది సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి వంశీచంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం సాయంత్రం ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 15 వరకు ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పూర్తిచేసి అనంతరం కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు వంశీ చందు రెడ్డి పేర్కొన్నారు. ఓటు చోరీ కి దేశంలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు అయిల్ల .శ్రీనివాస్ గౌడ్, బిక్య నాయక్, చేగురు వెంకటేష్, అంజయ్య, గుజ్జల మహేష్, లక్ష్మయ్య, బిక్షపతి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

## మహిళల వరల్డ్ కప్: అంత స్కోరు చేసినా ఓడిపోయిన భారత్

మహిళల ప్రపంచకప్‌లో భాగంగా విశాఖపట్నం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు భారత జట్టుపై 3 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. భారత బ్యాటర్లు అద్భుతంగా రాణించి 331 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ, ఆసీస్ కెప్టెన్ అలిస్సా హీలీ (142) ఆకాశమే హద్దుగా చెలరేగి నమోదు చేసిన విధ్వంసక సెంచరీ ముందు టీమిండియా పోరాటం సరిపోలేదు. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా నిర్ణయానికి సవాలు విసురుతూ భారత బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ఓపెనర్లు స్మృతి మంధన (66 బంతుల్లో 80), ప్రతిక రావల్ (96 బంతుల్లో 75) అద్భుతమైన హాఫ్ సెంచరీలతో బలమైన పునాది వేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,,,,





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 12** ఎమ్మిగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 1999-2000 సం.లో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా కలసి 25సం.ల పూర్వ విద్యార్థుల (సిల్వర్ జూబ్లీ) ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పదికి పాతికేళ్లు అని నామకరణం చేశారు. ఇందులో భాగంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా సభ స్థలానికి పూర్వ విద్యార్థులందరూ వారికి పూలు వెదజల్లుతూ స్వాగతం పలుకుతూ తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాతికేళ్ల క్రితం ఈ విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ మైమరచి వారి ఆదిత్యాన్ని స్వీకరించి మంత్రముగ్ధులయ్యారు.గురువులు ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించినందుకు అభినందిస్తూ తమ విద్యార్థులు ఇంకా గొప్పగా పైస్థాయి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి కష్టపడిన పూర్వ విద్యార్థుల బృందానికి అభినందించారు.అలాగే విద్యార్థులు గురువులను పూలహారలతో,శాలువాలు మెమొంటోలతో సన్మానించి పాతిక సంవత్సరాల క్రితం ఏ ఏ ఉపాధ్యాయుడు వారితో ఎలా ఉండేవారో వారికి విద్యాబుద్ధులు ఎలా నేర్పించారు అని గుర్తు చేసుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒకరిని ఒక రాలింగణం చేసుకుంటూ ఒకరినొకరు గుర్తుపట్టుకుంటూ వారు ప్రస్తుతం ఏ ఏ హెూదాలో ఉన్నారో ఒకరినొకరు తెలుసుకుంటూ ఆనందంగా ఉల్లాసంగా ఈ వేడుకలను నిర్వహించుకున్నారు.అనంతరం విద్యార్థులకు కూడా మెమొంటోలను అందజేశారు.పదికి పదికేళ్ల కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు సుందరీ బాయి,కోమల దేవి,మాధవీలత, సైదాబాను,నాగేష్,వీరభద్రయ్య,బాలవీరయ్య, లక్ష్మణరావు,సుదర్శన్ రెడ్డి,శ్రీరాములు,రాజా రామ్మోహన్,నాగభూషణ్,రవికుమార్,లతీఫ్, వెంకటేష్,నాగరాజులు, పూర్వ విద్యార్థులు సుమారు వందమందికి పైగా పాల్గొన్నారు.



# కమలాపూర్ పేపర్ మిల్లును టేకోవర్ చేసిన వి యస్ టి జాడెక్కడ,





**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 12 ( పల్లె వెలుగు**

మంగపేట మండల ఏఐటియుసి మహాసభ గడ్డం భారతి అధ్యక్షతన కమలాపూర్ లో రావి నారాయణరెడ్డి భవణము లో ఏర్పాటు చేయగా హజరైన ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ , ఏఐటియుసి జెండాను ఎగుం వేశారు.అనంతరం మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మంగపేట మండలంలో గల ఏకైక పరిశ్రమ( బి,జి, పి,పి,యల్) మూతపడి పదమూడు సంవత్సరాలు దాటినా పునరుద్ధరిస్తామని హామీలు ఇచ్చిన, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు,కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన జిల్లా, మండల నాయకులు ఏం చేస్తున్నారు, ఎప్పుడు పునరుద్ధరిషస్తారు అని ప్రశ్నించారు, పాత కంపెనీని టేకోవర్ చేసిన వి, యస్, టి, యాజమాన్యం ఎక్కడా అని నిలదీసారు, కనుక ఈ ప్రాంతంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు,రాజకియ పార్టీలు పోరాడి సాదించుకోవాలని పిలుపునిచ్చారు దానితో పాటు దానిమీద ఆధారపడి అనేక బకాయిలు రావలసిన కార్మికుల బకాయిలు టేకోవర్ చేసిన యాజమాన్యం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.దానితో పాటు మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కేంద్ర ప్రభుత్వం కేవలం రూ 600/-మాత్రమె చెల్లస్తూ శ్రమ దోపిడీ చేస్తుందని, స్కీం వర్కర్స్ అందరినీ రెగ్యలరైజ్ చేయాలని, కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, భవణ నిర్మాణ సంక్షేమ బోర్డు ప్రభుత్వం ఆధీనంలోనే నిర్వహించాలని, సంక్షేమ బోర్డు నిధులను మెడికల్ టెస్టుల పేరుతోని దుర్వినియోగం చేయడం మానుకొని సభ్యులకు సంక్షేమ నిధులు పెంచాలని వారు డిమాండ్ చేశారు,,ఈ సమావేశంలో పాల్గొన్నవారు గడ్డం బండి జయమ్మ,మద్దిభోయిన భారతి, యస్ కె షఫియా, గడ్డం భారతి ఆలం హేమ,మ ఈసాల రమాదేవి, బల్లెం రాములు, కొడాలి తులసి,కె శ్రీదేవి,వాసం నాగేంద్ర,తాలూక వెంకటనర్సమ్మ ,విజయలక్ష్మి,కోరం పద్మ ,అమీన,పాగ పద్మ,ఖైరున్, బుచ్చమ్మ, అఖిల,, శ్రీలత,రేష నానమ్మ,, తదితరులు పాల్గొన్నారు

# మేడారం పనులను పరిశీలిస్తూ,వన దేవతలను దర్శించుకున్న మంత్రి





**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 12( పల్లె వెలుగు**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో దర్శించుకొని మొక్కులు చెల్లించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, బిజెపి పార్టీలో పని కట్టుకొని విమర్శలు చేస్తోందని దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలుకు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు వాదోడుగా నిలబడుతుంది అని,సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని అన్నారు. మహిళా ప్రగతి అంటేనే సమాజ ప్రగతి అన్న మహనీయుడు అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రతి మహిళా సంఘానికి వడ్డీలేని రుణాన్ని ఇచ్చి ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సీతక్క అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలనిసూచించారు.ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్,డ్రైనేజీలు, కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్,ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అనినాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి, గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి,కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికలసందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుచేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి సీతక్క అన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ ఏర్పాటు... ఛైర్మన్ గా ఆర్.కృష్ణయ్య

తెలంగాణలో వెనుకబడిన తరగతుల (బీసీ) హక్కుల సాధన ఉద్యమం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించడమే ఏకైక లక్ష్యంగా బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి 'తెలంగాణ బీసీ జేఏసీ' (జాయింట్ యాక్షన్ కమిటీ)ని ఏర్పాటు చేశాయి. ఈ ఐక్య కార్యాచరణ కమిటీకి ఛైర్మన్‌గా సీనియర్ నేత ఆర్. కృష్ణయ్య, వైస్ ఛైర్మన్‌గా వీజీ నారగోని ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు కీలక సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశంలో జేఏసీ ఛైర్మన్ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు ఏ కారణంతో స్టే ఇచ్చిందో స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక స్టే ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు ఆయన పిలుపునిచ్చారు. "గత 76 ఏళ్లుగా బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఇప్పుడు దానికి అవమానం కూడా తోడైంది. మా హక్కుల కోసం చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టే వరకు ఈ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు" అని ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. బీసీ సమాజం ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి: రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. **పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. **హామీలన్నీ మోసమే...!** ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు.

## మేం ప్యాలెస్‌లు కట్టడానికి విశాఖ రాలేదు... మా లక్ష్యం అదే: మంత్రి నారా లోకేశ్

**విశాఖను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్**

**రాష్ట్రానికి రానున్న 10 లక్షల కోట్ల పెట్టుబడుల్లో 50 శాతం విశాఖ రీజియన్‌కే**

**వచ్చే ఐదేళ్లలో నగరంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన**

**నవంబర్‌లో టీసీఎస్, కాగ్నిజెంట్ కార్యకలాపాల ప్రారంభం**

**టీసీఎస్‌కు 99 పైసలకే భూమి కేటాయింపులో తప్పేంటి అని సూటి ప్రశ్న**

**నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు**

ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక చోదకశక్తిగా ఉన్న విశాఖపట్నాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి రానున్న రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల్లో సగం గ్రేటర్ విశాఖ ఎకనామిక్ రీజియన్‌కే వస్తున్నాయని, ఇది అభివృద్ధి పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. విశాఖ కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖ అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా అడుగులు వేస్తోందని లోకేశ్ తెలిపారు. ఇప్పటికే నగరంలో సిఫీ ఆధ్వర్యంలో డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. "రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలంటే, అందులో విశాఖ రీజియన్ వాటా కనీసం ఒక ట్రిలియన్ డాలర్లు ఉండాలనే బృహత్తర లక్ష్యంతో పనిచేస్తున్నాం. మేము ప్యాలెస్‌లు కట్టడానికి విశాఖ రాలేదు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించే పరిశ్రమలను తీసుకురావడానికే వచ్చాం" అని ఆయన వివరించారు. రాష్ట్రానికి రానున్న రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రూ.5 లక్షల కోట్లు విశాఖ ప్రాంతానికే దక్కనున్నాయని, ఇది ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక దృష్టిని తెలియజేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ రూపురేఖలు మార్చే అనేక కీలక ప్రాజెక్టులు ప్రారంభం కానున్నాయని లోకేశ్ వెల్లడించారు. నవంబర్‌లో టీసీఎస్ సంస్థ తన కార్యకలాపాలు ప్రారంభిస్తుందని, అదే నెలలో కాగ్నిజెంట్ సీఈవో విశాఖకు వచ్చి కొత్త ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. డిసెంబర్‌లో కాగ్నిజెంట్ డెవలప్‌మెంట్ సెంటర్ కూడా ప్రారంభమవుతుందని చెప్పారు. వీటితో పాటు ఏఎన్ఎస్ఆర్ సత్వా, యాక్సెంచర్, గూగుల్, సిఫీ, ఆర్సెల్లర్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలతో పాటు ఫార్మా రంగంలో మరో ఐదు కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయని అన్నారు. గూగుల్ పెట్టుబడులకు సంబంధించి త్వరలోనే ఢిల్లీలో ఒక పెద్ద ప్రకటన చేయనున్నట్లు సంకేతమిచ్చారు.ప్రతి పరిశ్రమను క్షేత్రస్థాయిలో నిలబెడతామని హామీ ఇచ్చారు. గ్రేటర్ విశాఖ ఎకనామిక్ రీజియన్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఎకో సిస్టమ్‌పై నాలుగు జిల్లాల కలెక్టర్లతో చర్చించామని, రోడ్లు, ప్రభుత్వ భూముల లభ్యత వంటి అంశాలపై సమీక్షించామని తెలిపారు. 'ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతోనే తాము ప్రజల ముందుకు వచ్చామని, ప్రజలు 94 శాతం సీట్లతో తమను గెలిపించారని లోకేశ్ గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకెళతామని, రాబోయే ఐదేళ్లలో విశాఖలో ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. దీనికోసం సమగ్ర ప్రణాళికతో ముందుకెళుతున్నామని, నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలోనే సీఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నన్ను క్షమించండి... వీడియో విడుదల చేసిన నటుడు శ్రీకాంత్ అయ్యంగార్

కొన్ని రోజుల క్రితం తాను పెట్టిన పోస్టుల వల్ల చాలా మంది మనోభావాలు దెబ్బతిన్నాయని, అందుకు పూర్తి బాధ్యత వహిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అందరినీ తల వంచి క్షమించమని కోరుతున్నట్లు ఆ వీడియోలో శ్రీకాంత్ అయ్యంగార్ తెలిపారు. కాగా, కొద్ది రోజుల కిందట శ్రీకాంత్ అయ్యంగార్ గాంధీజీని ఉద్దేశించి సోషల్ మీడియాలో కొన్ని వివాదాస్పద పోస్టులు పెట్టారు. ఇవి క్షణాల్లో వైరల్ అవ్వడంతో నెటిజన్ల నుంచి, పలు వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఈ విషయంపై సీరియస్‌గా స్పందించారు. శనివారం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆయన, ఆదివారం 'మా' (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) అధ్యక్షుడు మంచు విష్ణుకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే వారిని అయ్యంగార్ వ్యాఖ్యలు తీవ్రంగా గాయపరిచాయని బల్మూరి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాజానికి తప్పుడు సంకేతాలు పంపేలా ప్రవర్తించిన శ్రీకాంత్ అయ్యంగార్ 'మా' సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేసి, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు పోలీసులకు, మరోవైపు 'మా'కు ఫిర్యాదులు అందడం, విమర్శలు తీవ్రతరం కావడంతోనే శ్రీకాంత్ అయ్యంగార్ దిగివచ్చి క్షమాపణ చెప్పినట్లు స్పష్టమవుతోంది.

## రామ్ చరణ్ ను అభినందించిన ప్రధాని మోదీ




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన అర్ధాంగి ఉపాసన కొణిదెల, మామగారు అనిల్ కామినేనితో కలిసి నిన్న ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కావడం తెలిసిందే. ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రొఫెషనల్ ఆర్చరీ (విలువిద్య) లీగ్ అయిన 'ఆర్చరీ ప్రీమియర్ లీగ్' (ఏపీఎల్) తొలి ఎడిషన్ విజయవంతం కావడంపై వారు ప్రధానితో చర్చించారు. దీనిపై ప్రధాని మోదీ నేడు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "రామ్ చరణ్, ఉపాసన, అనిల్ కామినేని గారితో సమావేశం కావడం సంతోషంగా ఉంది. విలువిద్యను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి మీరు చేస్తున్న సమష్టి కృషి ప్రశంసనీయం. మీ ప్రయత్నాల వల్ల అసంఖ్యాక యువతకు మేలు జరుగుతుంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సమావేశంపై రామ్ చరణ్ కూడా స్పందిస్తూ, ప్రధానిని కలవడం గౌరవంగా ఉందని తెలిపారు. "భారతీయ సంస్కృతిలో విలువిద్యకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ లీగ్ ద్వారా మన క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ వేదికలపైకి తీసుకెళ్లాలన్నదే మా ఆకాంక్ష. దేశంలో అపారమైన ప్రతిభ ఉంది, ఏపీఎల్ వారికి సరైన వేదికను అందిస్తుంది" అని ఆయన అన్నారు. విలువిద్య వారసత్వాన్ని కాపాడటంలో ఇది తమ వంతు చిన్న ప్రయత్నమని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ఏపీఎల్ ఛైర్మన్‌గా ఉన్న అనిల్ కామినేని నేతృత్వంలో ఈ లీగ్‌ను ప్రారంభించారు. ఔత్సాహిక క్రీడాకారులకు వృత్తిపరమైన శిక్షణ, అంతర్జాతీయ అవకాశాలు కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం.

## కోపంతోనే ఐఏఎస్ పదవికి రాజీనామా చేశా: మాజీ అధికారి ప్రవీణ్ ప్రకాశ్




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఒకప్పుడు అత్యంత కీలక అధికారిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాశ్ తన రాజీనామాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తీవ్రమైన కోపంతోనే తాను ఐఏఎస్ పదవికి రాజీనామా సమర్పించానని ఆయన బహిరంగంగా అంగీకరించారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన పలు కీలక విషయాలను పంచుకున్నారు.గత ఏడాది కాలంగా తాను తీవ్రమైన ఒంటరితనం, తిరస్కరణ వంటి భావనలతో సతమతమయ్యానని ప్రవీణ్ ప్రకాశ్ తెలిపారు. "వీఆర్ఎస్ తర్వాత విజయవాడలో ఇల్లు ఇవ్వడానికి కూడా ఎవరూ ఒప్పుకోలేదంట కదా?" అని అడిగిన ప్రశ్నకు, అది వాస్తవమేనని ఆయన అంగీకరించారు. తన సర్వీసులో ఎక్కడ పొరపాటు జరిగిందో తెలుసుకునేందుకు పలువురు సీనియర్ అధికారులను సంప్రదించానని ప్రవీణ్ ప్రకాశ్ వెల్లడించారు. "నా బ్లైండ్ స్పాట్ ఏమిటి? నేను ఎక్కడ తప్పు చేశానో చెప్పండి" అని అడిగినా వారి నుంచి స్పష్టమైన సమాధానం రాలేదని అన్నారు. ఇంటర్వ్యూలో భాగంగా "మీరు కోపంతోనే రాజీనామా ఇచ్చారు కదా?" అని నేరుగా ప్రశ్నించగా, "అవును, కోపంతోనే ఇచ్చాను" అని ప్రవీణ్ ప్రకాశ్ స్పష్టం చేశారు. అయితే, గతాన్ని వెనక్కి నెట్టి తాను ఇప్పుడు 'జర్నీ 2.0' ప్రారంభిస్తున్నానని ఆయన తెలిపారు. తన నిబద్ధత మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికేనని, రాష్ట్ర ప్రజలు అడిగే ప్రతి ప్రశ్నకు తాను సమాధానం చెబుతానని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికలు... ఎన్డీయే కూటమి సీట్ల పంపకం ఖరారు... ఎవరికి ఎన్ని సీట్లంటే...!

**బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీయేలో కొలిక్కివచ్చిన సీట్ల పంపకం**

**బీజేపీ, జేడీయూలకు సమానంగా చెరో 101 స్థానాలు**

**చిరాగ్ పాశ్వాన్ పార్టీకి 29 అసెంబ్లీ సీట్ల కేటాయింపు**

**మాంఝీ, కుష్వాహా పార్టీలకు చెరో ఆరు స్థానాలు**

**సామరస్యంగా ఒప్పందం కుదిరిందని నేతల ఉమ్మడి ప్రకటన**

**నితీశ్ కుమార్ నేతృత్వంలోనే ఎన్నికల బరిలోకి ఎన్డీయే కూటమి**

బీహార్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే)లో సీట్ల పంపకాలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. కూటమిలోని ప్రధాన భాగస్వాములైన బీజేపీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్-యునైటెడ్ (జేడీయూ) చెరో 101 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు ఆదివారం కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 సీట్లు ఉన్నాయి. మిగిలిన స్థానాలను ఇతర మిత్రపక్షాలకు కేటాయించారు. ఇందులో భాగంగా, చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ-రామ్ విలాస్ (ఎల్‌జేపీ-ఆర్‌వీ)కు 29 సీట్లు దక్కాయి. అలాగే, జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం), ఉపేంద్ర కుష్వాహాకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) పార్టీలకు చెరో ఆరు స్థానాలు కేటాయించినట్లు ఎన్డీయే నేతలు వెల్లడించారు.పాట్నా, ఢిల్లీలలో సుదీర్ఘ చర్చల అనంతరం కుదిరిన ఈ ఒప్పందం వివరాలను ఎన్డీయే అగ్రనేతలు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఉమ్మడిగా ప్రకటించారు. బీహార్ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ వినోద్ తావ్డే, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించారు. ఎంతో సామరస్య వాతావరణంలో సీట్ల పంపకాలు పూర్తయ్యాయని, కూటమి ఐక్యంగా ఎన్నికల బరిలోకి దిగుతోందని వారు తెలిపారు.ఈ ఒప్పందంపై మిత్రపక్షాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. "లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఒక సీటు ఇచ్చారు, ఇప్పుడు ఆరు సీట్లు కేటాయించడం సంతోషంగా ఉంది" అని జితన్ రామ్ మాంఝీ అన్నారు. మరోవైపు, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఐదు స్థానాల్లోనూ గెలిచి సత్తా చాటిన చిరాగ్ పాశ్వాన్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 29 సీట్లు దక్కడం గమనార్హం. ఈ సీట్ల పంపకాలతో ఎన్డీయే కుటుంబం ఐక్యంగా ఉందని, నితీశ్ కుమార్ నేతృత్వంలో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చిరాగ్ పాశ్వాన్ ధీమా వ్యక్తం చేశారు. సీట్ల సర్దుబాటు పూర్తి కావడంతో, నితీశ్ కుమార్ నాయకత్వంలో బీహార్‌లో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఎన్డీయే కూటమి సమష్టిగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతోంది.



# విశాఖకు పెద్దఎత్తున పెట్టుబడులు తరలి వస్తున్నాయి







## ఇందుకు కావాల్సిన మౌలిక వసతులపై దృష్టిసారించాలి మౌలిక వసతుల కల్పన కోసం నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించండి ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం

విశాఖపట్నం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 12 పల్లె వెలుగు రాబోయే కాలంలో విశాఖ రీజియన్ లో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, ఇందుకు కావాల్సిన మౌలిక వసతులపై నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో విశాఖ కలెక్టరేట్ మీటింగు హాల్ లో మంత్రి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. విశాఖపట్టణం, అనకాపల్లి, విజయగరం, శ్రీకాకుళం జిల్లాలతో కూడిన రీజియన్ అభివృద్ధి, ఇతర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విశాఖపట్నం దశాదిశ మారేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బెంగళూరు, పుణెలాంటి నగరాల్లో ఉండే ట్రాఫిక్ సమస్యలు ఇక్కడ ఉత్పన్నం కాకుండా చూడాలని, విస్తారమైన రోడ్లను అభివృద్ధి చేయాలని సూచించారు. విశాఖకు పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. దానికి తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్లు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలి. ముప్పై ఏళ్ల భవిష్యత్తును ఊహించి ప్రణాళికలు రూపొందించాలి. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయంతో కూడిన మేధోపరమైన చర్చ జరగాలని మంత్రి పేర్కొన్నారు. వివిధ కంపెనీలు, అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతున్న ఈ రీజియన్ లో 5 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కాబట్టి ఇక్కడి నేతలు, అధికారులు నిర్దిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా మిషన్ మోడ్ లో అభివృద్ధి జరగాలని, వారి ఆమోదయోగ్యమైన విధంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో విశాఖ రీజియన్ లో ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు అనువైన ల్యాండ్ బ్యాంకులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, శాసన సభ విప్ గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండిబాబ్జీ, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు విజయ కృష్ణన్, రాంసుందర్ రెడ్డి, స్వప్నిల్ దినకర్ పుండర్కర్, వీ.ఎం.ఆర్.డీ.ఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, విశాఖపట్నం జేసీ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ తదితరులు పాల్గొన్నారు.







# నూతన వధూవరులు సంజీవ్ కుమార్ స్మిత ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 12 పల్లె వెలుగు రుద్రవరం మండలం నరసాపురం సమీపంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు టిడిపి సీనియర్ నాయకుడు ముకుందాపురం సంజీవరా యుడు కుమారుని వివాహనికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై నూతన నూతన వధూవరు లను ఆశీర్వదించారు. అంతకుముందు అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు, కోరే సంజీవ రాయుడు ఎమ్మెల్యే పి ఆర్ ఓ కోరే ప్రసాదు బంధువులు నిర్వాహకులు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కళ్యాణ మండపంలో మంగళ వాయిద్యాలు వేద మంత్రాల మధ్య నూతన వధూవరులు కోరే సంజీవ్ కుమార్ స్మిత వివాహం ఘనంగా జరిగింది. అనంతరం నూతన వధూవరులు ఎమ్మెల్యేభూమా అఖిలప్రియ ఆశీర్వాదాన్ని అందుకున్నారు. వివాహ వేడుకలకు రాజకీయ నాయకులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మీడియా సోదరులు తదితరులుపెద్ద సంఖ్యలో



# గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం

## నాడు ఐటీ రంగానికి హైదరాబాదు మార్గదర్శిగా ఎలా నిలిపారో నేడు ఏఐ డిజిటల్ టెక్ రంగాని ప్రపంచానికి చంద్రబాబు నిలుపనున్నారు. విశాఖకు గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు ..... తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 12. పల్లె వెలుగు ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు అమరావతిలో ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ. ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాని మార్చనున్నారని ఆయన తెలిపారు రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారని ఆయన తెలిపారు ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు గారు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆయన తెలిపారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందని ఆయన చెప్పారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తున్నామని పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలల్లోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరిగిందని ఆయన తెలిపారు ఈ 16 నెలల్లోనే రాష్ట్రానికి 11.20 లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని ఆయన తెలిపారు గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటినాయుడు సంస్థలను రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు తీసుకువస్తున్నారని ఆయన తెలిపారు అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠాన్ని చేర్చనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలిని తీసుకుకొచ్చి, నేడు విశాఖకు



గూగుల్ ను తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడుతాయని ఆయన తెలిపారు హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో. అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధి కి గేమ్ చేంజర్ గా మారనుందని ఆయన తెలిపారు. రూ 55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు దీంతో సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందని ఆయన తెలిపారు పెట్టుబడిదారులను ఆదుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని ఆయన తెలిపారు నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో. నేడు ఏఐ డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఎపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు గారు నిలపనున్నారని పాతర్లరమేష్ తెలిపారు

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవాలు



కొత్తపల్లి - పల్లె వెలుగు : ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ప్రస్తానని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కొత్తపల్లి మండలం గోకవరం గ్రామంలో ఉన్న భక్తకన్నప్ప గురుకుల ఆవాసం నందు ఆదివారం శతాబ్ది ఉత్సవాలకు ఆర్ఎస్ఎస్ విభాగ్ భౌదికే ప్రముఖ్ విప్రా నారాయణ ఆచారి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్త మాట్లాడుతూ మాట్లాడుతూ 1925 అక్టోబర్ 25 విజయదశమి రోజున డాక్టర్ హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్ ని స్థాపించారని, అప్పటినుంచి నిరంతరాయంగా దేశభక్తి సామాజిక సమగ్రతను ప్రపంచానికి విస్తరిస్తూ, విపత్తుల నుండి ప్రజలను రక్షిస్తూ, భారతదేశ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో నిస్వార్థత లేకుండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. దేశ రక్షణలో ఆర్ఎస్ఎస్ ఎప్పుడు కూడా ముందుంటుందని గుర్తు చేశారు. వందేళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు లక్షలాది స్వయంసేవకులను తయారు చేసుకున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ ఆర్ఎస్ఎస్ అని కొనియాడారు. ఈ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పంచ పరివర్తన్ పేరుతో సమాజ ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్నట్లు వివరించారు. ఇందులో స్వయం సేవకులందరూ భాగస్వాములై ప్రజల్ని చైతన్యవంతుడిని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఖండ ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు . రామకృష్ణ, , వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు

## మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన మంత్రి సీతక్క.

ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 12 (పల్లె వెలుగు మారుమూల గ్రామాల్లో ఉండే నిరుపేద ప్రజలకు సేవ చేయాలని ఈ ప్రాంత సోదరులు తుమ్మ ప్రభాకర్ రెడ్డి తుమ్మ శ్రీధర్ రెడ్డి లు వారి తల్లి తండ్రి లు వారి కుమారుడి జ్ఞాపకార్థం ఈ ప్రాంతములో పేదలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఈ లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని మంత్రి సీతక్క అన్నారు. అదివారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామంలో కాలోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో తుమ్మ ప్రభాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ నుమంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన వారు గిట్టక తప్పదు కానీ మనం పుట్టిన ఊరికి ఈ ప్రాంతానికి ఏమీ చేశాం అనేది ముఖ్యమని మంత్రి సీతక్క అన్నారు.అనంతరం పాఠశాల లో ఉన్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# చెస్ క్రీడ లో రాణించి జిల్లా కీర్తిని చాటండి

## శ్రీకాకుళం నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఉంగటి రమణమూర్తి స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ లో ఉత్సాహంగా జాతీయ చెస్ దినోత్సవ చెస్ టోర్నీ

శ్రీకాకుళం చీఫ్ బ్యూరో అక్టోబర్ 12 పల్లె వెలుగు శ్రీకాకుళం జిల్లా విద్యార్థులు చెస్ క్రీడలో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడాలని, తద్వారా జిల్లా కీర్తిని చాటాలని శ్రీకాకుళం నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఉంగటి రమణమూర్తి అకాంక్షించారు. శ్రీకాకుళం నగరంలోని ఇలిసిపురం ప్రాంతంలో గల స్కూల్ ఆఫ్ చెస్ ఆకాడమీలో జాతీయ చెస్ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం చెస్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. 5 రౌండ్లపాటు జరిగిన చెస్ పోటీలలో చిన్నారులు అసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న శ్రీకాకుళం నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఉంగటి రమణమూర్తి మాట్లాడుతూ. చదరంగం క్రీడ మేధావుల క్రీడ అని, అలాంటి క్రీడలో జిల్లా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని చెస్ ను నేర్చుకోవడం, పోటీలలో రాణిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ సంస్థ గడిచిన 16 సంవత్సరాలుగా శ్రీకాకుళం సిటీలో 206 చెస్ టోర్నీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఎంతో మంది ఎన్నో కళలలో రాణిస్తూ జిల్లాకు ఎంతో పేరు తెస్తున్నారని తెలిపారు. ఆనంతంర అయన విజేతలకు మెమోంటోలు, మెడల్స్, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి దుర్గా ట్యూషన్ సెంటర్ ప్రతినిధులు, స్కూల్ ఆఫ్ చెస్ ఆకాడమీ చెస్ కోచ్ లు భేరి చిన్నారావు, కె సాయి నిరంజన్ సింగ్, సీనియర్ చెస్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విజేతలగా.. జె.శ్రీసుహాస్ టోర్నీ విజేతగా నిలవగా రన్నరప్ గా ఎ.రోచిర్మయి సత్తా చాటింది. బి.జయంత్ 3వ స్థానంలో నిలిచాడు. తరువాత స్థానాలలో విజేతలగా జి.యశ్వంత్ ప్రతాప్, కె. విజయ్ దర్శిత్, ఆర్.పవన్ కుమార్, బసవ కార్తికేయ, సదాశివుని దివ్యేష్, బి. భువన్, ఆర్. బూపేష్, బి.కుశాల్, జె.శ్రీమాన్, ఎం. లసిత్, ఎ.రుశ్వంత్, బి.మానస్వి, డి. రూస్వెల్ట్, ఎ. లీలామయి, బి. లిఖిత్, బి. లలిత్అదిత్య, ఎన్.సాయికౌశిక్, ఎన్.ప్రసన్నకుమార్, వి.స్వరూప్, కె.నీల్రామ్ మాన్విత్, పి. ధనిష్చంద్ర, ఎ.సహస్ర నిలిచారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com